Regd. No. M. 1118

సంపుటం 48 సంచిక 315

ఆంధ్రపత్రిక

FOUNDER DESODHARAKA AGESWARA RAO

సోమవారం 19-2-1962 ★★★ THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు 7 నయాపైసలు

A MIGHTY BOOK!
LIFCO'S
BIG LETTER-WRITER & LITTLE ENCYCLOPAEDIA
— 3000 TOPICS IN 1600 PAGES —
Price Rs. 15 per copy with the charming Metal Box FREE!
By Regd. Post Rs. 18.50 — No V.P.P.
LIFCO, Madras-17; M. Damodaram & Co., Appah Bldgs., Madras-1; Higginbothams, Mt. Rd., Madras-2 and Their Railway Bookstalls.

రాష్ట్రంలో మొదటి జట్టు 94 అసెంబ్లీ స్థానాలకు చురుకుగా పోలింగ్

వివిధ నియోజకవర్గాలలో ప్రజల సమధికోత్సాహ: తెల్లవారుజామునుంచే ఓటర్ల బారులు ఏర్పాటు

గన్నవరంలో తీవ్ర సంరంభం: 42 లోక్‌సభ స్థానాలకు పాక్షిక ఎన్నిక

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి) హైదరాబాదు, ఫిబ్రవరి 19:

మూడవ జనరల్ ఎన్నికల సందర్భమున ఆంధ్రప్రదేశ్‌లోని 20 జిల్లాలలోను ఇవాళ ఉదయం 8 గంటలకు పోలింగ్ ప్రారంభమైంది. పోలింగ్ సాయంత్రం 5 గంటలవరకు జరుగుతున్నది.

కృష్ణాజిల్లాలోని గన్నవరం కంకిపాడు, మైలవరం, కైకలూరు, అవనిగడ్డ నియోజకవర్గాలలో నేడు పోలింగ్ ప్రారంభమై ప్రశాంతముగా జరుగుతున్నట్లు మా విజయవాడ ప్రతినిధి వ్రాస్తున్నాడు.

ఇవాళ 42 లోక్‌సభ స్థానాల్లో అసంపూర్తిగా పోలింగ్ జరుగుతుంది. 300 సభ్యులుగల శాసనసభలో 94 మంది సభ్యులను కూడా ఓటర్లు ఇవాళే ఎన్నుకుంటున్నారు.

కర్నూలుజిల్లానుండి ఇద్దరు సభ్యులు పోటీలేకుండానే ఎన్నికైనారు. లేకపోతే 96 నియోజకవర్గాలలో పోలింగు జరిగివుండేది.

రాత్రి వానపురవడమువల్ల ఈరోజున కూడా వర్షము వస్తుందేమోనని భయపడ్డారు. కాని ఉదయం మామూలుగా ఎండ వచ్చింది. గన్నవరంలో శాసనసభలో ప్రతిపక్ష నాయకుడు, శ్రీ పి. సుందరయ్య కాంగ్రెసు అభ్యర్థి శ్రీ కలపాల సూర్యప్రకాశరావుతో తీవ్రమైన పోటీలోనిదు[illegible] భాగా సాగుతోంది. అన్ని నియోజకవర్గాలలో తెల్లవారేటికి పోలింగు కేంద్రాలవద్ద ఓటర్లు వరుసగా నిలబడి వున్నారు. అన్నిచోట్లకన్న గన్నవరంలో 'క్యూ'లు బారుగా వున్నాయి. స్త్రీలు, పురుష వాలంటీర్లు ప్రతి ఇంటికి వెళ్ళి ఓటర్లను తీసుకొని వస్తున్నారు. గన్నవరం నియోజకవర్గములో స్త్రీలు కాంగ్రెసు తరఫున ప్రచారము చేస్తూ మహిళా ఓటర్లను తీసుకొనిరావడము విశేషము.

గన్నవరం తమ పార్టీ ప్రతిష్టతో కూడుకున్నదని కమ్యూనిస్టులు అక్కడి ప్రచారమును కేంద్రీకృతము చేశారు. గత ఎన్నికలలో మూడవ అభ్యర్థి 1100 వోట్లు పొందిన సమయంలో శ్రీ సుందరయ్య 800 ఓట్ల లేడాలో నెగ్గడము వల్ల ఇప్పుడు జరుగుతున్న ముఖాముఖి పోటీలో విజయం తమదేనని కాంగ్రెసువారు భావిస్తున్నారు. అయితే శ్రీ సుందరయ్యను వోడించడము సులభమగాదనీ, ఓట్లు లెక్కింపు జరిగేవరకు తేల్చిచెప్పడము సాధ్యమగాదని ఉభయ పక్షాలవారు అంగీకరిస్తున్నారు.

మైలవరంలో కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ చెల్లంకి విశ్వేశ్వరరావుకు కాంగ్రెసు అభ్యర్థి శ్రీ పేర్ల వెంకటసుబ్బయ్యకు పోటీ తీవ్రముగా వుంది. ఇక్కడ స్వతంత్ర పార్టీవారుకూడా కాంగ్రెసును బలపరుస్తున్నారు. ఈ నియోజకవర్గంలో కొన్ని గ్రామాలు కమ్యూనిస్టుల అధీనము తప్పిపోయినందున ఇక్కడ కాంగ్రెసు విజయము తథ్యమని అంతా భావిస్తున్నారు.

జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ యార్లగడ్డ శేషరామప్రసాద్ (చల్లపల్లిరాజా) భవిష్యత్‌కూడా చేజే జేలిపోతుంది. అవనిగడ్డ నియోజకవర్గములో ఈయన కమ్యూనిస్టు జనసంఘంతో పోటీచేస్తున్నారు.

జిల్లా కాంగ్రెసు కార్యదర్శి శ్రీ చెన్నుపాటి రామకోటయ్య పోటీ చేస్తున్న కంకిపాడులో పోలింగ్ ప్రారంభములో కొంత మందముగా వున్నా తరువాత బాగా సాగుతోంది.

కైకలూరులో కూడా పోలింగ్ బాగా నేవున్నట్లు తెలిసింది.

విజయవాడ లోక్‌సభ అభ్యర్థి డాక్టరు కె. యల్. రావు, పార్లమెంటుసభ్యులు డాక్టరు అప్పారావు మొదలైనవారు కలిసి మైలవరం నియోజకవర్గంలోని గ్రామాలకు పోలింగ్‌ను పరిశీలిస్తున్నారు. ఆదివారం గుడివాడలో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ నాగంటి అంకినీడు గుడివాడ, కంకిపాడు, కైకలూరునియోజకవర్గాలలో, బందరు లోక్‌సభ కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ మండలి వెంకటకృష్ణారావు అవనిగడ్డలోను పర్యటిస్తున్నారు. చిన్నచిన్న గ్రామాలలో ఉదయం పోలింగ్ మందముగా వుంది.

గన్నవరంలో మొదటి గంటలో 152 ఓట్లు పోలైనాయి. ఇక్కడ మూడు పోలింగ్ కేంద్రాలు వున్నాయి. ఓటింగ్‌లో పురుషులతోపాటు స్త్రీలుకూడా పాల్గొంటున్నారు.

నేడు జరిగిన పోలింగ్‌లో కేంద్రమంత్రి శ్రీ బి. గోపాలరెడ్డి, ఉపమంత్రులు శ్రీ బి. ఎస్. మూర్తి, అహమ్మద్ మొహియుద్దీన్, శ్రీ. రఘురామయ్య, [illegible] శ్రీ అనంతశయనం [illegible] వీరు కాక స్వతంత్రపార్టీ అధ్యక్షులు శ్రీ యన్. జి. రంగా, జనసంఘం అధ్యక్షులు శ్రీ అవసరాల రామారావుకూడా లోక్‌సభకు జరుగుతున్న ఎన్నికలలో అభ్యర్థులుగా వున్నారు.

నేడు పోలింగ్ జరుగుతున్న శాసనసభనియోజకవర్గాలలో కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నీలం సంజీవరెడ్డి పోటీచేస్తున్న దోన్ నియోజకవర్గము, ముఖ్యమంత్రి పోటీ చేస్తున్న కోడూరు గారు, పరిపాలకమంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి పోటీచేస్తున్న గిద్దలూరు నియోజకవర్గం వున్నారు. మిగిలిన మంత్రులు శ్రీ పట్టాభి రామారావు (పామర్రు), శ్రీ కట్టూరి చంద్రమౌళి (వేమూరు) ఉపముఖ్యమంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డి (మేడిచర్ల) శ్రీ యన్. రామచంద్రారెడ్డి (డోర్నకల్లు) శ్రీ కొండాలక్ష్మణ్ (చినకొండూరు) పోటీచేస్తున్న నియోజకవర్గాలలోకూడా నేడే పోలింగ్ జరిగింది.

కమ్యూనిస్టు ప్రముఖనాయకులైన శ్రీ రావి నారాయణరెడ్డి, శ్రీ జి. యలమందారెడ్డి లోక్‌సభకు శ్రీ పి. సుందరయ్య శాసనసభకు పోటీ చేస్తున్నారు.

తెలంగాణా రాజకీయబాధితుల సంఘం గతి శుక్రవారంనాడు ఒక తీర్మానంచేస్తూ ఎన్నికలలో కాంగ్రెసు పార్టీకి వోటు వేసి, జిల్లాభివృద్ధికి తోడ్పడవలసిందిగా వోటర్లను కోరారు. శ్రీ కండి శ్రీనివాసరావు అధ్యక్షతన సభ జరిగింది.



భారతదేశంలో నియోజక పద్ధతిపై మూడవదఫా జరుగుతున్న సార్వత్రిక ఎన్నికలను పరిశీలించడానికి బర్మానుంచి అక్కడి ఎన్నికధాన కమిషన్ నాయకత్వాన ఒక ప్రతినిధివర్గం న్యూఢిల్లీ వచ్చింది. క్రితం శుక్రవారంనాడు భారతీయుల ప్రధానోద్యోగి శ్రీ సుందరంతో ఆ ప్రతినిధివర్గం ముచ్చటిస్తున్న దృశ్యం.

ఆయూబ్ పట్ల లండన్ పాకిస్తానీల నిరసన

వాస్తవ ప్రజాస్వామ్య వ్యవస్థ స్థాపనకు ఉద్యమం

లండన్, ఫిబ్రవరి 19:

"పాకిస్తాన్ అధ్యక్షుడు ఆయూబ్ ఖాన్ నియంతృత్వా"న్ని నిరసిస్తూ లండన్‌లోని వందలకొలది పాకిస్తానీలు నిన్న ప్రదర్శనలు జరిపారు.

పాకిస్తాన్ విద్యార్థులు బహిరంగసభ జరిపి, వీధులలో ఊరేగి అయూబ్ అక్రమాలను ఖండించారు.

పాకిస్తాన్ ప్రజలు తమ అసంతృప్తిని బహిరంగంగా ప్రదర్శించడమనేది బ్రిటన్‌లో ఇదే మొదటిసారి.

అభ్యుదయవాదుల సమావేశాలకు ప్రసిద్ధి చెందిన పెయింట్ పాంక్రాస్ టౌన్ హాలులో అయూబ్ విధానవిరసన జరిగింది. తూర్పు, పశ్చిమ పాకిస్తాన్‌ల పౌరులతో సభాస్థలి కిటకిటలాడిపోయింది. వారిలో అధికులు విద్యార్థులు. పార్లమెంటులోని లేబర్ పార్టీ ప్రముఖసభ్యులు కూడా సభకు హాజరైనారు.

లేబర్ పార్టీ అంతర్జాతీయ శాఖ కార్యదర్శి శ్రీ జేవిస్ అన్యాల్స్ అధ్యక్షతవహించారు.

సమావేశానంతరం వీధులలో ఊరేగింపుజరిపి అయూబ్ వ్యతిరేక నినాదాలు చేశారు.

టౌన్‌హాలు సమావేశంలో అయూబ్ విధానానికి నిరసనగా ఆమోదించిన తీర్మానాన్ని తీసుకొని ప్రదర్శకులు పాకిస్తాన్ హైకమిషనర్ కార్యాలయానికి వెళ్ళారు.

లార్డ్స్ మలాల్యూ, ఫెన్నర్ బ్రాక్వే జాడిత్ హార్ట్, జాన్ కాంకాస్, డొనాల్డ్ సోపర్ వంటి ప్రముఖ నాయకులు సందేశాలు పంపారు.

లండన్ విశ్వవిద్యాలయ కన్సర్వేటివ్ విద్యార్థులు, లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ విద్యార్థులు, అమెరికా, దక్షిణాఫ్రికా విద్యార్థులు పాకిస్తానీ విద్యార్థులను బలపరిచారు.

లండన్ ముఖ్యవీధులనుండా వెళ్ళిన ప్రదర్శకులు కింది నినాదాలు వ్రాసిన అట్టలను చేరించారు:

"పాకిస్తాన్‌లో సైనిక నియంతృత్వం వహించాలి."

"ఢాకా విశ్వవిద్యాలయం తెరవాలి."

"రాజకీయ ఖైదీలను విడుదల చెయ్యాలి."

"ప్రాథమిక ప్రజాస్వామ్యం బూటకం"

టౌన్‌హాలులో జరిగిన సమావేశంలో ఒకవక్త అల్లరిచెయ్య యత్నించగా పోలీసులు జోక్యం కలుగజేసుకోవలసి వచ్చింది. అధ్యక్షుడు శ్రీ జేవిస్ ఎన్నాల్స్ మాట్లాడుతూ పాకిస్తాన్‌లో ప్రజాస్వామ్య పునరుద్ధరణకు ఏర్పడిన సంఘం ఈ సభ జరపడంద్వారా ప్రదర్శించిన సాహసాన్ని మెచ్చుకొన్నాడు. విద్యార్థులు తెలుపను కొనియాడారు.

నిరుడు తాను పాకిస్తాన్ వెళ్ళినప్పుడు స్వేచ్ఛగా ప్రసంగించే వీలులేక, కనీసం ప్రశ్నలువేసే హక్కుఅయినా లేక నోరు నొక్కుకోవలసి వచ్చిందన్నారు. నిరంకుశ నియంతృత్వంలో వున్నట్లు తాను భావించానంటూ పాకిస్తాన్ ప్రజలు స్వయం నిర్ణయాధికారానికి పోరుచుకోలేపోయారు. పాకిస్తాన్‌లో ఆమలుఅయిన ప్రాథమిక ప్రజాస్వామిక సంస్థలు పేరు బీరకాయ చందమన్నారు.

పాకిస్తాన్ ఉన్నతి అధికారులతో తన విచిత్రానుభూతిని వివరిస్తూ రాజకీయ ఖైదీలసంఖ్య గురించి, తూర్పు పాకిస్తాన్‌లో నిరంకుశత్వంగురించి తనమతప్పదోషను పెట్టడానికి వారు ప్రయత్నించారన్నారు.

గుమాస్తాలు, గ్రామోద్యోగుల వోట్లు

హైదరాబాదు గుమాస్తా సంఘం కార్యదర్శి శ్రీ డి. వెంకటేశం నేడొక పత్రికాప్రకటన చేస్తూ తమ సంఘ సభ్యులు తమ ఇష్టానుసారం ఎవరికయినా వోట్లు వేయవచ్చునని, తమకు ఏ రాజకీయపక్షంతోను సంబంధంలేదని చెప్పారు.

ఆంధ్ర గ్రామోద్యోగుల సంఘాధ్యక్షుడు శ్రీ వీరభద్రరావు నేడు పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ గ్రామోద్యోగులు వారి వారి అభిమాన పార్టీలకు వోట్లు వేసుకోవచ్చునని, సంఘ కార్యాలయంనుంచి ఆదేశాలేమీ వెళ్ళలేదని తెలియజేశారు.

జంటగరాలలో కాంగ్రెసే గెల్పించాలి

ఓటర్లకు నిద్రజీ ప్రభృతుల విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాదు, ఫిబ్రవరి 18:

జంటనగరాల లోక్‌సభ నియోజకవర్గాలలో కాంగ్రెసు అభ్యర్థులుగా పోటీచేస్తున్న డాక్టర్ యస్. యస్. మేల్కోటే, శ్రీ అహమ్మద్ మొహియుద్దీన్‌లను గెలిపించి జాతీయ రాజ్యాంగవ్యవస్థను శక్తివంతం చేయవలసిందిగా పండితోత్తమ్‌జీ, శ్రీ వినాయకరావు విద్యాలంకార్, శ్రీ ముకుందదాస్ మరియు శ్రీ గోపాలరావు ఎక్బోటే, నవాబ్ నయీద్ జంగ్ ప్రభృతులతోసహా 6 మంది ప్రముఖులు నేడు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.

ఈ సందర్భంలో వారిచే సంయుక్త ప్రకటనలో భాగంగా వున్నది:—

"నికిందరాబాదు లోక్‌సభ నియోజకవర్గంలో నేడే పోలింగు జరుగనున్నది. హైదరాబాదు నియోజకవర్గంలో 26 వ తేదీ జరుగుతుంది. ముస్లిం పేతరులు ఎక్కువగా వున్న నికిందరాబాదులో కాయస్థ అభ్యర్థిగా పౌరవిమాన శాఖ మంత్రి శ్రీ అహమ్మద్ మొహియుద్దీన్ ఈసారి ఎన్నుకోవడం జరిగింది. హైదరాబాదులోని ముస్లిం పేతరులకు, హైదరాబాదులోని ముస్లిములకు ఇదొకటి.

వోటర్లు తీసుకునేనిర్ణయ క్రమమార్గంలో నడుస్తున్నదీ తెలుసుకోడానికి ఇదొక పరీక్షా రీతియ. ప్రజాస్వామిక లౌకిక రాజ్యవ్యవస్థకు మతతత్త్వం వల్ల కీడు దేశంలో అందరికీ తెలుసున జీవన విధానానికి మతి విద్వేషకలుషితమయిన వాతావరణం సరిగా మన సభ్యులకు గొడ్డలిపెట్టు. అటి మతప్రమేయంలేని లౌకికవ్యవస్థపటిష్టం చేయాలి, విచ్ఛిన్నకర శక్తి పారద్రోలాలి. ఇందుకు కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించడ మొక్కమార్గం, తమ విజ్ఞప్తిని రెచ్చగొడిని జరిదాపులకు రానీయకూడదు. తీయలౌకిక సమైక్యతా శక్తుల దొక పెద్ద విజయం. కాపు వదరాబాదు, నికిందరాబాదు నిజ పర్గాలలో మతి ప్రమేయం లేకుండలకు వోట్లువేసి గెలిపించ వలసి వోటర్లను కోరుతున్నాము."

సంయుక్త ప్రకటనలో సంతకాలు చేసినవారిలో ఈ క్రిందివారు కూడా వున్నారు:—నవాబ్ వజీర్యార్ జంగ్, బారిస్టర్ అక్బరాలీఖాన్ త్రియులు రంగపాండు, ఎ. రామస్వామి, శీర్నం సత్యనారాయణ, అనంతబుచ్చన్న, అన్నం విశ్వేశ్వరం, అన్నం, రామలింగం, వేద పకాశ్ గుప్తాజీ, ఎన్. ఆర్. వెంకటేశం, అతావురి రహమాన్.

ప్రభుత్వోద్యోగులకు ఓటింగ్ అవకాశం

మేడిచర్ల, హైదరాబాదు, (తూర్పు), చేవెళ్ళ శాసనసభ నియోజకవర్గాలలో నివశిస్తున్న ప్రభుత్వోద్యోగులు ఆయా పోలింగ్ తేదీల నాడు మధ్యాహ్నం 2 గంటలనుంచి ఆఫీసులకు రావడానికి అనుమతించాం. 2 గంటలలోగా వారు తమ ఓటింగ్ హక్కును వినియోగించుకోవచ్చును. మేడిచర్ల నియోజకవర్గంలో 19 వ తేదీన, హైదరాబాదు (తూర్పు) చేవెళ్ళ నియోజకవర్గాలలో 21 వ తేదీన పోలింగ్ జరుగుతుంది.

శలవు దినాలలో ఆఫీసులు

స్థానిక శెలవు దినాలుగా నిర్ణయించిన తేదీలలో జంటనగరాలలోని ఆఫీసులన్నిటినీ మూసివేసేదీ లేనిదీ తెలియజేయాలని పలువురు ఉద్యోగులు, ఇతరులు కోరుతున్నారు.

పోలింగ్ కేంద్రాలను ద్యోగిమీద సిబ్బందిని పంపని ఆఫీసులు స్థానిక శెలవుదినాలలో పనిచేస్తాయని, ఇతర ఆఫీసులు కొద్దిమంది పని చేయవచ్చునని ప్రభుత్వ సాధారణ పరిపాలనాశాఖ (ఎన్నికలు) నేడొక్కడ వొక ప్రకటనలో స్పష్టంచేశారు.

తల్లకిందుల మతం: నెహ్రూ వ్యాఖ్య

బారిల్లీ, ఫిబ్రవరి 18:—

స్వతంత్రపార్టీ వారొక పత్రికలో కాంగ్రెసును తల్లకిందులా చిత్రీకరించిన సంగతి తాను చూశానని వాస్తవానికి ఆ చిత్రీకరణం స్వతంత్రపార్టీకే అక్షరాల అతుకుతుందనీ ప్రధాని నెహ్రూ అన్నారు. "ఎప్పుడూ వెనక్కిమాత్రం చూసే ఈ పార్టీకి తల్లకిందుల విన్యాసమే తగినది" అని ఆయన అన్నారు.

మరో 87 శాసనసభ నియోజకవర్గాలలో ఈ 21 న పోలింగు

పోటీలో నిలిచిన అభ్యర్థులు మొత్తం 279: 32 చోట్ల ముఖాముఖి పోటీలు

హైదరాబాద్, ఫిబ్రవరి 18:

ఆంధ్రప్రదేశ్‌లో రెండవ జట్టు 87 శాసనసభ నియోజకవర్గాలలోను 40 లోక్‌సభ నియోజకవర్గాలలోను బుధవారం 21 వ తేదీన పోలింగ్ జరుగుతుంది. ఈ పోలింగ్ కార్యక్రమంలో పొందూరు, ఆర్మూరు ఉన్నాయికాని అక్కడి అభ్యర్థులు పోటీలేకుండా నెగ్గినందున ఇప్పుడు వాటిని మినహాయించి 87 స్థానాలకే ఎన్నికలు జరుపుతున్నారు.

శ్రీ కొత్తపల్లి పున్నయ్య (పొందూరు) శ్రీ టి. రంగారెడ్డి (ఆర్మూరు) నుండిపోటీ లేకుండా ఎన్నికకాబట్టి ఇప్పుడు 87 నియోజకవర్గాలలోనే పోలింగు జరుగుతుంది.

279 మంది అభ్యర్థులు 87 శాసనసభ స్థానాలకు పోటీచేస్తున్నారు. పార్టీవారీగా కాంగ్రెసు 87, కమ్యూనిస్టు 41, స్వతంత్రపార్టీ 45, జనసంఘం 18 ప్రజాసోషలిస్టు 2, సోషలిస్టులు 4, ఇతరపార్టీలు స్వతంత్రులు కలిసి 87 మందివున్నారు. రెండవదోజునపోలింగ్‌లో ముఖాముఖి పోటీలు 32, త్రిముఖ పోటీలు 22, చతుర్ముఖ పోటీలు 19 వున్నాయి. 11 నియోజకవర్గాలలో 5 గురు చొప్పున, 8 నియోజకవర్గాలలో 6 గురు చొప్పున అభ్యర్థులు వున్నారు.

పోలింగ్ జరుగుతున్న రెండవజట్టు నియోజకవర్గాలలో స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ గౌతులచ్చన్న పోటీచేస్తున్న సోంపేట, ఆరోగ్యశాఖమంత్రి శ్రీ పి. వి. జి. రాజు పోటీచేస్తున్న భీమునిపట్నం. నియోజకవర్గములువున్నాయి. ఇంతేగాకుండ కాంగ్రెసుప్రముఖులు శ్రీ కాకాని వెంకటరత్నం ఉయ్యూరునుండి, కమ్యూనిస్టు నాయకుడు శ్రీ తరిమెల నాగిరెడ్డిపుట్లూరునుండి శాసనసభకు పోటీచేస్తున్నారు.

26 మంది అభ్యర్థులు 22 వ తేదీన 9 నియోజకవర్గాలలో పోటీచేస్తున్నారు. పార్టీవారీగా కాంగ్రెసు 9, కమ్యూనిస్టు 7 స్వతంత్రపార్టీ 2, జనసంఘం 2 స్వతంత్రులు 6 గురు వున్నారు.

ఆరోజున 3 నియోజకవర్గాలలో ముఖాముఖిపోటీ, నాలుగు నియోజకవర్గాలలో త్రిముఖపోటీ రెండు నియోజకవర్గాలలో చతుర్ముఖపోటీ వున్నది.

ఫిబ్రవరి 21-వ తేదీ పోలింగు జరిగే నియోజకవర్గాలు:

శ్రీకాకుళంజిల్లా

(1) సోంపేట (2) నరసన్నపేట (3) పార్వతీపురం (4) సాలూరు (5) పాలకొండ (6) శ్రీకాకుళం.

విశాఖపట్నం

(7) రామతీర్థం (8) భీమునిపట్నం (9) పరవాడ (10) చోడవరం (11) యలమంచిలి (12) గోలుగొండ.

తూర్పుగోదావరి

(13) ప్రత్తిపాడు (14)

(4 వ పేజీ చూడుడు)

హైదరాబాదు బడ్జెటు

నమంగావున్న ఆదాయ వ్యయాల ప్రతిపాదన

హైదరాబాదు, ఫిబ్రవరి 16: హైదరాబాదు నగరపాలక సంఘంవారు చేసిన 1962-63 సంవత్సరానికి బడ్జెటునుఆమోదించారు. రిక్వాలద్వారా అదనంగారు. 20 వేల ఆదాయం రావడంవల్లనూ, రు. 3,36,000 ల ఖర్చు తగ్గించడం వల్లనూ బడ్జెటు ఆదాయవ్యయాలుసమంగా వున్నాయి.

హైదరాబాదు డివిజన్ క్రింద రు. 1,31,85,194 ల ఆదాయం, రు. 1,34,22,085 ల వ్యయం, సికిందరాబాదు డివిజన్ క్రింద 39,76,310 ల ఆదాయం, రు. 39,76,310 ల వ్యయం బడ్జెటులో ప్రతిపాదింపబడినవి. మొత్తం మీద రు. 2,36,891 లోటు కనపడింది. అయితే ఆ మేరకు వ్యయాన్ని తగ్గించి, ఆదాయాన్ని పెంచడంవల్ల బడ్జెట్ సమంగా వున్నది.

సంఘ సమావేశానికి మేయరు శ్రీ రామమూర్తి నాయుడు అధ్యక్షత వహించారు.

కృష్ణాజిల్లా అంతటా సభలు ఊరేగింపులు నిషేధం

ఎన్నికలలో శాంతిభద్రతల రక్షణకై చర్య

విజయవాడ, ఫిబ్రవరి 18:

కర్రలు—దండాలు ఉన్నా లేకపోయినా—లాఠీలు, తుపాకులు తదితర ఆయుధాలేవీ తీసుకొని పోకుండా నిషేధిస్తూ, జిల్లా పోలీస్ సూపరింటెండెంటు శ్రీ ఏ. కరీమ్, కృష్ణాజిల్లా అంతటా 144 వ సెక్షన్ క్రింద నేడు ఉత్తరువులు జారీ చేశారు.

జిల్లాలోని వివిధ నియోజకవర్గాలలోను పోలింగ్ జరిగేరోజుల్లో సూర్యోదయంనుంచి సూర్యాస్తమయం వరకు యీ ఉత్తరువు అమలులో ఉంటుంది. కృష్ణాజిల్లాలో పోలింగ్, ఫిబ్రవరి 19, 21, 23, 25 తేదీల్లో జరుగుతుంది.

ముందు జాగ్రత్తగా సంక్రమేయీ ఉత్తరువు జారీ అయినట్లు తెలుస్తున్నది.

పోలీస్ ఉన్నతాధికారికి సుందరయ్య విజ్ఞప్తి

విజయవాడ, ఫిబ్రవరి 18: వరంగల్ జిల్లాలోని 25 పోలింగ్ కేంద్రాల్లో 395 వ సెక్షన్ క్రింద 34 మంది కమ్యూనిస్టు కార్యకర్తలపై దాఖలుచేయబడిన ఆరోపణలను గురించి ఆంధ్రప్రదేశ్ శాసనసభలో ప్రతిపక్ష నాయకుడు శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య, పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్‌కు నేడొక తంతి వార్త పంపారు.

ఈ కార్యకర్తలపై జారీచేయబడిన వారంటును ఉపసంహరించి కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలకు రక్షణ కల్పించవలసిందిగా ఆయన ఇన్‌స్పెక్టర్ - జనరల్ ను అభ్యర్థించినట్లు తెలుస్తున్నది.

ఈ విషయాన్ని ఇన్‌స్పెక్టర్ - జనరల్‌కు విన్నవించటంలోనం ఫిబ్రవరి 22 వ తారీఖు హైదరాబాద్ పోతున్నట్లు శ్రీ సుందరయ్య చెప్పారు.

సింగరేణి బొగ్గు గనులలో ఉత్పత్తి

హైదరాబాదు, ఫిబ్రవరి 18: సింగరేణి బొగ్గుగనులలో 1962 జనవరివరకే 2,47,084 టన్నులు ఉత్పత్తి వున్నట్టు తేలింది. క్రిందటి సంవత్సరం అదే కాలంలో 2,20,902 టన్నుల ఉత్పత్తి జరిగింది. 26,184 టన్నుల అదనపు ఉత్పత్తి జరిగింది.

"నాన్నా—"

"హుఁ! ఎప్పుడా నాన్న-ఏమిటోయ్ నీ బెదిరింపూ-నువ్వు నాకు ఓటెయ్యకపోయినానరే-ఆ పిల్లను చేసుకోడానికి వీల్లేదు-"

నెహ్రూకు ఓటుచేయాలని వచ్చిన శతవృద్ధు

పాట్నా, ఫిబ్రవరి 18:

"నెహ్రూకు ఓటు చేయాలనే లోర్కాతో వచ్చాను" అని చెప్పి ఒక శతవృద్ధు పాట్నా పశ్చిమ ప్రాంతానికి చెందిన ఒక పోలింగ్ కేంద్రంలో వోటుచేశారు.

ఆ వృద్ధుడు, ఆయన మనుమలు ఒక మంచం లో పంపుకొనివెళ్ళి పోలింగ్ కేంద్రానికి తీసుకొని వచ్చారు.

3 రోజుల పసిగుడ్డుబిడ్డ ఓటుచేసిన బాలి

పాట్నా, ఫిబ్రవరి 18 గాని నగర్ లో ప్రభుత్వోద్యోగులనికి చెందిన ఒక బాలింతి మూడుల పసిగుడ్డుతో స్థానిక హైలు లోని పోలింగ్ కేంద్రాలకి వోటుచేసింది.

* *

గుడ్డివారి వోటు

పనారీ గ్రామంలోని ఒకపోలింగ్ కేంద్రంలో ఐదు సంవత్సరాలు వోటుచేశారు. ప్రిసైడింగ్ ఆఫీసరికి పాలుపడ్డారు.

దక్షిణ రైల్వే

టెండరు నోటీసు

సర్సాపూరు టౌను బుకింగు ఆఫీసు

టెండరు ఫారములో వివరించిన ప్రకారము, ప్రయాణికుల టిక్కెట్లు జారీచేయుటకు, పార్సిళ్ళు, గూడ్సు బుకింగు చేయుటకు, వానిని సర్సాపూరు రైల్వేస్టేషనుకు చేర్చుటకు సర్సాపూరు నందు ఒక బుకింగు ఆఫీసు నడుపుటకై నిర్ణయించిన ఫారములో టెండరులు కోరబడుచున్నవి.

ఇతరులకు మార్పుగూడని యీ టెండరు ఫారములు కావలసినవారు, సెట్టు 1-కి॥ రు. 10/- వంతున స్వయంగా గాని లేక మనియార్డరుద్వారా గాని 28-2-62 తేదీవరకు చెల్లించి, చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు, దక్షిణ రైల్వే, పార్కుటౌన్, మద్రాసు-3, వారి ఆఫీసునుండి పొందవచ్చును. టెండరు ఫారముల ఖరీదు యే స్థితిలో గాని తిరుగుబడి ఇవ్వబడదు.

ఇతర వివరములు టెండరుఫారంతో కూడా పంపబడును.

మద్రాసు-3, తేది 16-2-62 } చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు

ఆంధ్రా యూనివర్శిటీ

ప్రకటన

1962 మార్చి నెలజరుగబోవు మెట్రిక్యులేషన్ పరీక్షలలో పాల్గొనదలచిన యూనివర్శిటీ బయటిప్రాంతములలోని అభ్యర్థులు తమ పరీక్షలను యీ క్రింద తెలుపబడిన సెంటర్లయందు వ్రాయవలెనని తెలుపడమైనది.

1. గుంటూరు (స్త్రీల కాలేజి)—(ఎ) యూనివర్శిటీ ప్రాంతమందలిఅభ్యర్థులు గుంటూరును తమ కేంద్రముగా ఎన్నుకొనిరి.
(బి) హైదరాబాదు, చిత్తూరు, నెల్లూరు మరియు రాయలసీమల జిల్లాలు చేరిన తెలంగాణాప్రాంతము మద్రాసురాష్ట్రం, కేరళ మరియు మైసూరులోని అభ్యర్థులు

2. గుంటూరు (హిందూ కాలేజి)-యూనివర్శిటీ ప్రాంతమందలి అభ్యర్థులు గుంటూరును తమ కేంద్రముగా ఎన్నుకొనిరి.

3. గుంటూరు (ఎ. సి. కాలేజి)—చిత్తూరు, నెల్లూరు జిల్లాలు, రాయలసీమ జిల్లాలు, మద్రాసు రాష్ట్రము, కేరళ మరియు మైసూరునుండి పరీక్షవ్రాయు అభ్యర్థులు (బాలురు మాత్రము).

4. నుచిలిపట్నము (హిందూ కాలేజి)-హైదరాబాదు చేరిన తెలంగాణా ప్రాంతములోని పరీక్షకుహాజరగు అన్ని అభ్యర్థులు (బాలురు మాత్రము) విజయవాడ తప్ప యితర ప్రాంతములను తమ కేంద్రముగా ఎన్నుకొనిరి.

5. విజయవాడ (ఎ. ఎల్. కాలేజి) హైదరాబాదు చేరిన తెలంగాణా ప్రాంతమందలి పరీక్షకు హాజరగు అభ్యర్థులు విజయవాడను తమ కేంద్రముగా ఎన్నుకొనిరి.

6. వాల్తేరు(యూనివర్శిటికాలేజి) [illegible] మైసూరు మరియు కేరళ [illegible] తప్ప యితరప్రాంతములో పరీక్షకు హాజరగు అభ్యర్థులు.

గమనిక: పై క్యాటగిరీలకు చెందని యితర ప్రాంతమందలి అభ్యర్థులు తమ చేత ఎన్నుకోబడిన కేంద్రాలలో పరీక్షకు హాజరుకావలసియుండును.

(ఆర్డరుతో)
కె. వి. గోపాలస్వామి, రిజిస్ట్రార్.
యూనివర్శిటీ ఆఫీసు, వాల్తేరు.

అడ్వాన్సు పొందండి
300, 600 లేక 1200కూ॥, 50వ.పై. 1 రూ॥, 2 రూ॥ చొప్పున వ్రతిరోజూ, రెండు యేండ్లలో తిరిగివెల్లించు వద్దతిపై పొందండి.
SUJATA (Pri) LTD.,
40, Qutab Road, DELHI.

వేలం ప్రకటన

కర్నూలు జిల్లా, నందికొట్కూరు పంచాయతీకి చెందిన సంతమార్కెట్టు, పశువుల వారపుసంత, దిన కూరగాయల మార్కెట్టు, బస్సుస్టాండు, బండ్ల మెట్ట కమేలా, మాంసము అంగట్లు వగైరా పద్దులందు 1-4-62నుండి 31-3-63 వరకు రుసుములు వసూలుచేసుకొను హక్కును పంచాయతీ కార్యనిర్వాహక అధికారిచేగాని లేక వారిచే నియమింపబడినవారిచేగాని 28-2-62 తేది బుధవారం ఉ॥ 11 నుండి పంచాయతీ ఆఫీసుపద్ద బహిరంగవేలము వేయబడును. పవాలుదార్లు వేలపుమరతులకు లోబడి వేలములో పాల్గొనవచ్చును. మిగతా వివరములు ఆఫీసుపనివేళలందు తెలిసికొనవచును.

కార్యనిర్వాహకాధికారి,
పంచాయతీఆఫీసు, నందికొట్కూరు.

తంతి, తపాలా శాఖ

కృష్ణ, పశ్చిమ గోదావరి జిల్లాలు చేయుచున్న విజయవాడ టెలిగ్రాఫ్ ఇంజనీరింగు డివిజన్‌నందలి తంతి, తపాలాబిల్డింగులకు 1962-63 సం॥లో రు. 5000అంతకుమించని చిర్లరపనులు మరియు వార్షిక మరామత్తులు చేయుటకై రాష్ట్ర పి. డబ్ల్యు. డి, లేక సి. పి. డబ్ల్యు. డి, లేక ఎం.ఇ.ఎస్, లేక హైవేస్ డిపార్టుమెంటువార్చే అమోదింపబడిన కంట్రాక్టర్లనుండిఇండియా ప్రెసిడెంటు తరపున సీలువేసిన టెండర్లు కోరడమైనది. టెండరు ఫారములు, ఇతర కంట్రాక్టు డాకుమెంట్లు కావలసినవారు, స్వయముగాగాని, మనియార్డరుద్వారా గాని సెట్టు 1 కి గు. 2/- వంతున 24-3-1962 మ॥ 3 గంటల వరకు చెల్లించి, డివిజనల్ ఇంజనీరు, టెలిగ్రాఫ్స్, విజయవాడ-3వారినుండి పొందవచ్చును. టెండర్లు 26-3-62 తేదీ 12 గంటలవరకు అంగుకొనబడి, అదేదినము సా॥4కo॥లకు తెరువబడును.
DA-1622(6)/61

మున్సిపల్ అకౌంటు కోడులోని 177-వ ఆర్టికల్‌క్రింద రేపల్లె మున్సిపల్ కమిషనర్ వారి

ప్రకటన

1962-63 ఆర్థిక సం॥కు మార్కెట్టు, బస్సుస్టాండులు, కేశాలు, బండ్ల దొడ్లు వగైరాలలో రుసుములు వసూలు చేయుహక్కులను, స్వామి సీతారామ్ మార్కెట్టుముందు కొట్లు, షెక్కుబంకు అద్దెలున్ను 27-2-62 తేదీ మంగళవారం ఉ॥ 8-30 కo॥ నుండి మరియు అవసరమైనచో తరువాత రోజులలోను రేపల్లె మున్సిపల్ కమిషనరువారిచేగాని లేక వారి అధికారముపొందిన వారిచే గాని మున్సిపల్ ఆఫీసునందు బహిరంగ వేలం వేయబడును. పాటల నిబంధనలు, తదితర విషయములు ఆఫీసుపనిచేయు వేళలలో పొందవచ్చును.

(సం) బి. ఎల్. నరసింహం,
రేపల్లె, 15-2-62 } కమీషనరు.

బేస్తవారపుపేట పంచాయతి సమితి

టెండరు నోటీసు నెం. 3/62

బేస్తవారపుపేట పంచాయతి సమితి ఏరియాలో నాగులవరంనుండి వెలగలపాయపోవు రస్తాలో ఈ దిగువ కనుపరచిన మైళ్ళమేరకు కంకరరోడ్డు వేయుటకు బేస్తవారపుపేట బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరుగారిచే రిజిష్టరు కంట్రాక్టర్లనుండి 9-3-62 వ తేదీ సాయంత్రం 4 గo॥లవరకు సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి. బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరుగారిచే టెండర్లు అదేరోజున సాయంత్రం 4గo॥ 4-15 లకు తెరువబడును. టెండరు డాక్యుమెంట్లు ది 3-3-62 నుండి 8-3-62 మధ్యాహ్నం 1 గంటవరకు ఆఫీసు పనిచేయు కాలములో ఉద్దేశింపబడిన పైకము కట్టి పొందవచ్చును.

వరుస నెం.	పనియొక్క వివరములు	ఎస్టిమేటు విలువ	ప్రథమ ధరావత్తు సొమ్ము	టెండరు డాక్యుమెంటు ఖరీదు
		రు.	రు.	రు.
1.	నాగులవరంనుండి వెలగలపాయ రోడ్డులో M5/4 టు మై 8/0 వరకు కంకరరోడ్డు వేయుట	12,000	300	2-05
2.	నాగులవరంనుండి వెలగలపాయ రోడ్డులో మై 8/0టుమై10/0 వరకు కంకరరోడ్డు వేయుట	9,400	235	2-05
3.	నాగులవరంనుండి వెలగలపాయ రోడ్డులో మై10/0టుమై12/0 వరకు కంకరరోడ్డు వేయుట	10,100	252	2-05
4.	నాగులవరంనుండి వెలగలపాయ రోడ్డులో మై12/0టుమై 14/0 వరకు కంకరరోడ్డు వేయుట	9,600	240	2-05
5.	నాగులవరంనుండి వెలగలపాయ రోడ్డులో మై 14/0 టు 16/0 వరకు కంకరరోడ్డు వేయుట	9,500	238	2-05
6.	నాగులవరంనుండి వెలగలపాయ రోడ్డులో మై 16/0 టు 18/0 వరకు కంకరరోడ్డు వేయుట	9,400	235	2-05
7.	నాగులవరంనుండి వెలగలపాయ రోడ్డులో మై18/0టుమై20/0 వరకు కంకరరోడ్డు వేయుట	10,600	265	2-05
8.	నాగులవరంనుండి వెలగలపాయ రోడ్డులో మై20/0టుమై22/4 వరకు కంకరరోడ్డు వేయుట	13,400	335	2-05

కొంకకు షరతులు:— (1) ప్రత్యేకముగా కోటుచేయబడిన రేట్లు ఆధారము. (2) పనులుపూర్తిచేయవలసిన తేది: ది 31-3-62. (3) పై వివరించిన రెండు పనులో ధరావత్తు సొమ్ము చేస్తవారపేట పంచాయతి సమితి జనరల్ ఫండుకు చెల్లించినట్లయితే లేక నేషనల్ సేవింగ్సు సర్టిఫికేట్లు పొందపరచవచ్చును.

(సం) యస్. మహబూబ్ అలి,
బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు, బేస్తవారపుపేట.

క్రీడాంగణం

మొదటి టెస్ట్ పోటీ:

వెస్ట్ ఇండీస్ జట్టు 6 వికెట్లకు 148

పెద్ద ఆటగాళ్ళంతా ఔట్

దురానీచే 3 వికెట్లు కైవసం:

భారత్ తొలి ఇన్నింగ్స్ 203 పరుగులకు పూర్తి

పోర్టు ఆఫ్ స్పెయిన్ (ట్రినిడాడ్), ఫిబ్రవరి 17:

నేడు-రెండవరోజు ఆట ముగిసేసరికి వెస్టుఇండీస్‌జట్టు 6 వికెట్లు కోల్పోయి 148 పరుగులు గావించింది. దురానీ వికెట్లు 3 పడగొట్టారు. భారత్ ఆటగాళ్లు 203 పరుగులుచేసి, అంతా అవుటయ్యారు.

భారత్ బ్యాటింగ్ బలహీనత, వెస్ట్ ఇండీస్ ఫాస్టుబౌలర్ధాటి స్పష్టంగా, కనిపిస్తున్నప్పటికీ, భారతజట్టు 203 పరుగులవరకు స్కోరు తీసుకురావడం ప్రశంసించదగినదే. ఇందుకుదురానీ (56) ప్రత్యేక ప్రశంసాపాత్రులు. ఒక్క బ్యాటింగ్‌లో నేగాక బౌలింగులో కూడా విశేషప్రావీణ్యం కనపరచి, వెస్ట్ ఇండీస్ జట్టులోని ప్రముఖ బ్యాట్స్‌మన్ హంట్ (58), సోబర్స్ (40), వారెల్ (0) లను అవుటు చేశారు. భారతజట్టులో బ్యాటింగ్ బౌలింగ్ అంతా దురానీదేనని చెప్పవచ్చు. సుర్తి (57) ప్రతిభవల్ల కొంతవరకు మేలు కలిగినదని చెప్పవచ్చు.

నేడు టీ విరామసమయానికి 86 పరుగులకు 2 వికెట్లు కోల్పోయిన వెస్ట్ ఇండీస్‌జట్టు ఆట ముగిసేసరికి మరి 4 వికెట్లు నష్టపోయి, 148 పరుగులు మాత్రమే చేయగలిగింది. హంట్ (58), సోబర్స్ (40), అందరికన్నా ఎక్కువ పరుగులు చేశారు. ఉమ్రిగార్ రెండు వికెట్లు పుచ్చుకున్నారు.

స్కోరు వివరాలు:

భారత్ మొదట ఇన్నింగ్సు 203 పరుగులకు ఆలౌట్:

కంట్రాక్టర్ (సి) సోబర్స్ (బి) హాల్ 10.
విజయమెహతా (సి) హెండ్రిక్స్ (బి) హాల్ 0.
డి. సర్దేశాయి (సి) సాలమన్ (బి) స్టెయర్స్ 19.
వి. ఎల్. మంజ్రేకర్ (బి) స్టెయర్స్ 16.
పి. ఆర్. ఉమ్రిగార్ (సి) సోబర్స్ (బి) వాట్సన్ 2.
సి. జి. బోర్డే (సి) గిబ్స్ (బి) స్టెయర్స్ 16.
దురానీ (సి) (బి) సోబర్స్ 56.
సుర్తి (స్టం) స్మిత్ (బి) సోబర్స్ 57.
నడ్‌కర్ని రనౌట్ 2.
ఇంజనీర్ (సి) రోడ్రిగ్వెజ్ (బి) సోబర్స్ 3.
ఎక్స్ట్రాలు 18.
దేశాయి నాటౌట్ 4.
వికెట్లు పడిన దశలు: 1-7, 2-82, 8-88, 4-45, 5-76, 6-89, 7-170, 8-186, 9-194.

బౌలింగ్ వివరాలు:

హాల్	20-6-38-2
వాట్సన్	12-4-20-1
స్టేయర్స్	18-1-65-3
గిబ్స్	14-4-34-0
సోబర్స్	9.3-1-28-3

వెస్ట్ ఇండీస్ జట్టు 6 వికెట్లకు 148 పరుగులు.
హంట్ (సి) (బి) దురానీ 58.
స్మిత్ (సి) ఉమ్రిగార్ (బి) దేశాయ్ 12.
కన్హాయి (సి) (బి) బోర్డే 24.
సోబర్స్ (బి) ఉమ్రిగార్ 40.
వారెల్ (సి) సుర్తి (బి) దురానీ 0.
సోలమన్ బ్యాటింగ్ 4.
స్టెయర్స్ (సి) బోర్డే (బి) దురానీ 4.
ఎగస్ట్రాలు 6.
వికెట్లు పడినదశలు:
1-13, 2-87, 3-136, 4-139, 5-140.

బౌలింగ్ వివరాలు:

దేశాయ్	8-3-30-1
ఉమ్రిగార్	22-6-35-1
దురానీ	174-6-34-3
బోర్డే	14-2-43-1
నడ్‌కర్ని	1-1-0-0

తుది ఆదివారం విశ్రాంతి గనుక తిరిగి సోమవారం ఆట జరుగుతుంది.

రాజస్థాన్ - బెంగాల్ రంజీ ట్రోఫీ పోటీ

ఉదయపూర్, ఫిబ్రవరి 17. రాజస్థాన్ బెంగాల్ రంజీ ట్రాఫీక్రికెట్ సెమిఫైనల్ పోటీలో నేడు ఆటముగిసేసరికి రాజస్థాన్ జట్టు 4 వికెట్ల నష్టానికి 229 పరుగులు చేసింది. ఇంకకు ముందు బెంగాల్ తమ మొదటి ఇన్నింగ్స్‌లో 292 పరుగులు చేసింది.

బొంబాయి-న్యూఢిల్లీ రంజీ ట్రోఫీ పోటీ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18: బొంబాయి న్యూఢిల్లీ మధ్య ధరంజీ ట్రాఫీ సెమిఫైనల్స్ పోటీలో బొంబాయిజట్టు నేడు లంచ్ విరామసమయానికి 6 వికెట్లకు 229 పరుగులుచేసింది. నేడు ఆట రెండవరోజు. ఇంకా రెండురోజులు సాగుతుంది.

లాల్-ముఖర్జీల గెలుపు

ఉత్తర భారత టెన్నిస్ ఛాంపియన్‌షిప్ పోటీలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17: భారత్ టెన్నిస్ యువ ప్రవీణులు ప్రేమ్‌జిత్ లాల్ - జయదీప్ ముఖర్జీ నేడు ఉత్తర భారత్ టెన్నిస్ డబుల్స్ ఛాంపియన్‌షిప్ ఫైనల్స్‌పోటీలో యుగోస్లావియా ఆటగాళ్ళు జాబనోవిక్ - పిల్లికలను 6-3, 6-2, 1-6, 6-8 స్కోరుతో ఓడించారు.

శ్రీలంక సింగిల్స్ టైటిల్ కుమారి లెస్లీ టర్నర్ (ఆస్ట్రేలియా) కు వచ్చింది. కుమారి టర్నర్ 6-1, 6-3తో కుమారి మెడో నాస్కాట్‌ను ఓడించారు. పురుషుల సింగిల్స్ ఫైనల్సు పోటీ ఆర్. కృష్ణన్-రాయ్ ఎమర్సన్‌ల మధ్య రేపు జరుగుతుంది. నేడు కృష్ణన్ 6-2, 6-2, 6-2 స్కోరుతో నవకేష్ కుమార్‌ను సులభంగా ఓడించారు. మరొక సెమిఫైనల్స్ పోటీలో రాయ్ ఎమర్సన్ 6-8, 6-3, 6-3, 6-1 స్కోరు తేడాతో జయదీప్ ముఖర్జీని ఓడించారు.

పాదిరేడులో చెడుగుడు పోటీ

పుత్తూరు తాలూకా పాదిరేడు గ్రామములో 10, 11 తేదీలలో జరిగిన ఆర్. నాగభూషణం స్మారక చెడుగుడు పోటీలలో సుమారు 35 జట్లు పాల్గొన్నవి. ప్రథమ స్థానము వేమాపురం యంగ్ లెగర్స్ ద్వితీయస్థానము పెరుమాళ్ళపల్లె రెడ్డి అండ్ రెడ్డి టీము స్థానించినవి. శ్రీ కె. వి. సుబ్బరామయ్య అధ్యక్షతన జరిగిన బహిరంగసభలో శ్రీ పి. కృష్ణస్వామిరాజు (పుత్తూరు) గారు బహుమతులు పంచారు.

హైకోర్టు ఆఫ్ జుడికేచర్, మద్రాసు
ఆర్డినరీ ఒరిజినల్ సివిల్ జూరిస్ డిక్షన్
Com. petn. No. 35/1961
1956 కంపెనీల చట్టము విషయములోను, ఇండస్ట్రియల్ సిరమిక్స్ (ప్రైవేట్) లిమిటెడ్, మద్రాసు విషయములోను.

పిటిషనర్లు: ది ఇండస్ట్రియల్ సిరమిక్స్ ప్రైవేట్ లిమిటెడ్.

1961 జూలై 26 వ తేదీన, 1956 కంపెనీల చటంలోని సెక్షన్ 391(1) & (2) ప్రకారము, కంపెనీ క్రెడిటర్లతో చేసికొన్న ఏర్పాటునుగాని, లేక రాజీపద్ధతినిగాని అమోదించుటకోరి ది ఇండస్ట్రియల్ సిరమిక్స్ ప్రైవేటు లిమిటెడ్ వారు పిటిషన్ దాఖలుచేసియున్నారనియు, సదరు పిటిషన్ విచారణ 1962 మార్చి 5 వ తేదీనాడు కంపెనీ జడ్జి (మాస్టర్ ఎట్ ది ఫస్ట్ ఇన్‌స్టెన్స్) వారి యెదుట జరుగుటకు నిర్ణయింపబడినదనియు, ఎవరైన సదరు పిటిషన్‌ను అధిక్షేపింపదలచిన యెడల గాని లేక అనుకూలముగా చెప్పదలచిన గాని, అట్టివారు పిటిషనుకు అడ్వకేటునకు తమఉద్దేశ్యమును నోటీసుద్వారాగా యెఱుకపర్చుచూ, అందుతన లేక తన అడ్వకేటుయొక్క సంతకము, అడ్రసుతో, పిటిషన్ విచారణకు కనీసము రెండు దినములకు ముందుగా చేరునట్లు సదరు నోటీసు పంపవలెననియు, పిటిషన్‌కు ప్రతికూలవాదము చేయదలచినచో అట్టి ప్రతికూలమునకు ఆధారములుగాని లేక తన అఫిడవిట్ కాపీగాని పైనోటీసుతో పంపవలెననియు, ఎవరికైన పిటిషన్ కాపీ కావలసినయెడల, అట్టివారు, ఈ క్రింది సంతకముచేసినవారికి చెల్లించి పొందవచ్చునని యు తెలుపడమైనది.

1962 ఫిబ్రవరి 16 వ తేదీ.

సి. ఎస్. ఎస్. వెంకట్నారాయన్,
పిటిషనర్ల అడ్వకేటు.
48, లాచేంబర్స్, హైకోర్టు, మద్రాసు.

డి. ఎం. కె. పార్టీకి స్వతంత్ర మద్దతు

రాజాజీ వివరణ

మద్రాస్, ఫిబ్రవరి 18: ద్రవిడ మున్నేత్ర కజగము కాంగ్రెసుస్వతంత్రపార్టీకి మద్దతునిచ్చుటకు తాము ఆ పార్టీని బలపరుచుట్లు నిన్న పాయంత్రము గోఖలే హాలులో మాట్లాడుతూ శ్రీ సి. రాజగోపాలాచారి చెప్పారు.

స్వతంత్రపార్టీ ఏర్పాటుచేసిన ఎన్నికల సభలో మాట్లాడుతూ శ్రీ ఇంకా ఇల్లా చెప్పారు:

ద్రవిడ కజగమునుండి చీలినపార్టీ అయిన ద్రవిడము న్నేత్ర కజగం విద్వేషము చేయడము లేదు. ద్రవిడ కజగం కోరికకూడా ఈ ఎన్నికలలో ప్రధాన సమస్యగాలేదు. ఆ సమస్యను ఎత్తడం స్వతంత్రపార్టీ విధిజనకమంచిదిగానని చెప్పుతుంది. ప్రజలు జరగవలసిందల్లా కాంగ్రెసు సత్తా లేకుండుటంతో ఏకముగా పోవు.

కాం. కె. స్వతంత్రపార్టీ ఒప్పందమట్టుగానే వ్యవహరిస్తున్నారు. ఇరువురు చెందిన పెద్దమనుష్యులు పార్టీ టికెట్లు కేవలం నియోజకవర్గం లన్నియు అటువంటిపోట్లమూ అభ్యర్థి గెలవాలనే కోరటం సమ

జిల్లాలో శాసనసభకు పోటీ చేస్తు శంకరన్‌కు సేలం నుండి లోక్ పోటీచేస్తున్న శ్రీ సి. వరదాచారి స్వతంత్రపార్టీ ఎందుకు పోటీ పెట్టరా జాజీ వివరించారు. ఇక్కడగుర్తిని పెడితే డి. యం. కె. ని బలపరచేందుకు పెట్టారని ప్రజలు దవచ్చునని రాజాజీ చెప్పా.

బీహారు

రాంచీ నియోజకవర్గంలోని మంగల్ గ్రామంలో కాంగ్రెసు-స్వతంత్ర కార్యకర్తలమధ్య ఘర్షణ జరిగింది. గాయపడిన వారిని ఆస్పత్రిలో చేర్చారు.

ఎన్నికల సమీక్ష

అదిలాబాద్ జిల్లా

అపూర్వమైన ఖనిజసంపదకు అపూర్వమైన ప్రకృతి రామణీయతకు అదిలాబాద్ జిల్లా ప్రఖ్యాతిగాంచింది. నీర్పూరు, చెల్లంపల్లి మున్నగు పారిశ్రామిక కేంద్రాలు ఇక్కడే వర్ధిల్లుతూ ఈ జిల్లానుంచి ఏటా 20 కోట్ల రూపాయల వస్తువులు ఎగుమతి అవుతాయి. సరస్వతీక్షేత్రమైన వాసర ఈ మండలమందులోనే వున్నది. పరశురాముడు మహాయజ్ఞము చేయగా ఋత్విక్కులకు దక్షిణలు ఇవ్వడానికి ద్రవ్యము కరవు అయిందట అప్పుడు పరశురాముడు తపస్శక్తితో పరమేశ్వరునిగూర్చి తపస్సు చేయగా స్వర్ణప్రవాహము బయలుదేరి ఋత్విక్కులకు అవసరమైన పుష్కలమైన దక్షిణలు లభించినవట. అట్టి స్వర్ణనదీ ప్రవాహం ఈ మండలములోనే నిర్మల్ సమీపాన గోదావరిలో చేరుతోంది. ఈ మండలానికి దిగువనే ఐంద్రావతి, ప్రాణహిత గోదావరిలో లీనమవుతున్నవి. అదిలాబాద్ జిల్లా కొండలకు ప్రఖ్యాతి వహించింది.

అదిలాబాద్ జిల్లానుంచి లోక్‌సభకు గల ఒకస్థానానికి నలుగురు పోటీ చేస్తున్నారు. ఇందు కాంగ్రెసు అభ్యర్థి శ్రీ జి. నారాయణరెడ్డి జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు కూడా అయివున్నారు. వీరితో ముగ్గురు స్వతంత్రులు శ్రీయుతులు బి. జి. దొరస్వామి, మహమ్మద్ ఫక్రుద్దీన్. రామారావుకళింపాండే పోటీ చేస్తున్నారు. ఈ జిల్లాలో ప్రచారము తీవ్రంగానే వుంది.

ఇక శాసనసభికుగల 8 స్థానాలకు 25 మంది పోటీచేస్తున్నారు. అందు లో లక్కిపెటి పేటలో మాజీమంత్రి శ్రీ జి. వి. నరసింగరావుకు, ప్రస్తుతముఅప్రాంతమునుంచి కాంగ్రెసు సభ్యుడుగా కాంగ్రెసుపక్షాన శ్రీ గోపిడి గంగారెడ్డి. ఈయన గత ఎన్నికలలో స్వతంత్రుడుగా పోటీచేసి బొద్దిమెజారిటితో నెగ్గి సోషలిస్టుగావుండి కాంగ్రెసులో చేరినవారు. క్రిందటిసారి ఈయన కాంగ్రెసు అభ్యర్థిని ఓడించారు. ఈయనతో ఇప్పుడు స్వతంత్రులు శ్రీ గడ్డన్న, జలీల్ రహమాన్, రిపబ్లికన్‌పార్టీ పక్షాన శ్రీ శంకరగిరి పోటీచేస్తున్నారు.

నిర్మల్: నిర్మల్ నియోజకవర్గము నుంచి శ్రీ పి. నరహరిరెడ్డి కాంగ్రెసు అభ్యర్థి. ఈయన జిల్లాపరిషత్ అధ్యక్షులుగా వుండినవారు. ఈ నియోజకవర్గములో గత ఎన్నికలలో శ్రీ మత్యంరెడ్డి అనే స్వతంత్రుడు పోటీచేసి నెగ్గారు. శ్రీ నరహరిరెడ్డితో శ్రీ ప్రభాకర రెడ్డి స్వతంత్రుడుగా పోటీచేస్తున్నారు.

అదిలాబాద్: అదిలాబాద్‌లో పోటీ తీవ్రముగా వున్నది. శ్రీ కె. ఆప్పన్న కాంగ్రెసు అభ్యర్థి. వీరితో కస్లే రామకిష్టుగారు కమ్యూనిస్టుల పక్షాన, శ్రీ విఠల్ రావు స్వతంత్రుడుగాను పోటీ చేస్తున్నారు. గత ఎన్నికలలో కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీరంగనాథరావు నెగ్గారు.

ఆసిఫాబాద్: ఇక్కడ శ్రీ భీమరావు కాంగ్రెసు అభ్యర్థి, శ్రీతిలక్ అనుసూయంతిరావు కమ్యూనిస్టులో పోటీ చేస్తున్నారు. గత ఎన్నికలలో ఇక్కడ శ్రీ కాశీరాం నెగ్గారు.

నీర్పూరు: నీర్పూరు నియోజకవర్గమునుంచి కాంగ్రెసు అభ్యర్థి శ్రీ జి. సంజీవరెడ్డి. ఈయన జాతీయ కార్మికసంఘ వుద్యమంలో ప్రముఖస్థానము వహించిన కార్యకర్త. వీరితో జనసంఘం పక్షాన శ్రీ వరహారిరావు, స్వతంత్రులు శ్రీసులాం మహమ్మద్, యం. బలరామయ్య, శ్రీ జంకటాచారి పోటీ చేస్తున్నారు. ఇక్కడ పోటీ తీవ్రముగానే వున్నది.

చిన్నూరు: చిన్నూరులో కాంగ్రెసు అభ్యర్థి శ్రీ కె. రాజమల్లు. ఈయనతో స్వతంత్రులు శ్రీ చంద్రయ్య, శ్రీ బాబూరావు పోటీచేస్తున్నారు. రాజమల్లు ప్రస్తుతము కాంగ్రెసు పక్షసభ్యుడుగా వుంటూ గత ఎన్నికల్లో ప్రజాసోషలిస్టు పక్ష అభ్యర్థిగా ఎన్నికైనారు.

బోథ్: బోథ్‌లో కాంగ్రెసు అభ్యర్థి శ్రీ సి. మాధవరెడ్డి ఈయనతో కమ్యూనిస్టు శ్రీ రాజారెడ్డి. స్వతంత్రులు శ్రీ గంగమల్లేశ్వర్, శ్రీ లింగన్న పోటీచేస్తున్నారు.

అదిలాబాద్ నుంచి శ్రీ మాధవరెడ్డి (కాంగ్రెసు అభ్యర్థి) పి.ఎస్.పి. పక్షాన పోటీచేసి కాంగ్రెసు అభ్యర్థి శ్రీఆమన్న చేతిలో మూడు వేల మెజారిటితో ఓడింపబడ్డాడు. ఈయన తరువాత కాంగ్రెసులో చేరాడు.

ఈ జిల్లాలోకూడా రాష్ట్ర రాజకీయాల ముఠా ప్రభావాలు, వ్యక్తిగత ద్వేషాలు పనిచేస్తూనే వున్నవి.

జపాన్ ఉక్కు పరిశ్రమ ప్రతినిధివర్గం

టోక్యో, ఫిబ్రవరి 10: భారత దేశంలో నుడెనుము, రేవు ప్రాంతాలలోని సౌకర్యాలను పరిశీలించడానికి జపాన్ ఉక్కు పారిశ్రామిక వేత్తల బృందమొకటి భారతదేశం పంపదల్చుకున్నది. వారు మార్చిలో బయలుదేరి బైలాడీల్లా ఇనుమగనులు, విశాఖపట్నం సందర్శిస్తారు.

జపాన్‌లోని తొమ్మిది భారీఉక్కు, ఇనుము కర్మాగారాలకు చెందిన ఈ ప్రతినిధివర్గ సభ్యులలో గనులు, లోహశాస్త్రములు, సివిల్ ఇంజనీరింగ్ మొదలైన వివిధశాఖల నిపుణులు వుంటారు.

దేశవ్యాప్తంగా 7 వారాలపాటు నెహ్రూ ఎన్నికల పర్యటనపూర్తి

సత నియోజక వర్గానికి రాక: జల ప్రేమాదరాల వెల్లువ

భూల్ పూర్, ఫిబ్రవరి 17:

కొత్తగా రంగంలోకి దిగిన వారిపట్ల ఎన్నికల ప్రచారానికి గాను పనిచేసిన ప్రధాని శ్రీ నెహ్రూ కడకు తన సొంత నియోజకవర్గంలో పూట ప్రజల ఆదర సత్కారాలమధ్య గడిపారు. ముప్పైమైళ్ళ గ్రామీణప్రాంతంలో ప్రజలు అమితమైన ప్రేమాసక్తిని, గౌవ్వ ప్రదర్శిస్తూ శ్రీ నెహ్రూకు స్వాగత సత్కారాలను దారి పొడుచేస్తూనే వున్నారు.

దేశమంతాన్ని ఉపన్యాసాలు చేసిన శ్రీనా యీ గ్రామీణ ప్రజలను కుర్చీలు వేయడం వారి అభినందనలనుమను స్వీకరించడం విశామరుం వ్యాసాలు చేయలేదు.

అథనం కూర్చి సార్లయినా ఆయన కొరవిన్నా పెద్దను పలకరించి పిల్లలు పుణికారు. ఒక దగర ఆయనకు శాసనసభకు కోంగ్రెసు సేపిస్తారుగా" అని అన్నారు. ఇల్లేమో లోక్‌సభకు యెన్నుకోవా" అన్నారు కొందరు. "పరశ నాగుయింకోమాకు నేనేం చెప్పాలి?" వ్యాయన. పి గ్రామంలో క్లుణ్ణంచేకదూ నేను లోక్ సభకు చెస్తుంది?" అని అడిగారు ఆయ.

"ఒక వాంగ్రెసు కి మరో వోటు జనసంకో మరోదానికో అని ప్రచారిస్తున్నట్లుంది. యిది శ్రేయస్కరం. రెండూ కాంగ్రెసుకే వేయనా సలహా. అనక మీ యిష్టం" అన్నారు కొన్ని చోట్ల.

ఆయన లోని బాల్టనగంజ్, భాబువా, కిషఘర్‌లలో ప్రసంగాలు చేస్తే నియోజకవర్గ ప్రాంతంలోనుకు పెట్టగానే బ్రహ్మాండ స్వాగతద్వారం వద్ద పేలాదిప్రజలతివిచ్చారు. ఆయన ఎక్కడికక్క ప్రజావాహిని నెదురిదటంవలన గంటన్నర ఆలస్యమయ్యారు ప్రజలుమాత్రం పూలతోను ఆత్మీయతలతోను ఆయనకై నిరీక్షిస్తున్నారు. ఒ దీపమాగ్యాసులేట్టుకుని పేలాది ప్రజలు ప్రతిగ్రామము వెయ్యికన్నులతో ఆయనకై చూస్తున్నారు.

కమలలో ఆయన బాగా చలించిపోగు. "యిక్కణ్ణుంచే శ్రీమతి కనిహూను అరెస్టుచేసి జైలుకుపంపారు తిస్కృతిని చెప్పి ఆయన అనే నాకిక్కడికి రావాలంటే చాయిష్ట"మన్నారు.

వాతావరణంలోడి గావుంది. ఆ మధ్యాహ్నాల్లలు కురిశాయికూడా. కాని శ్రీరామాత్రం ప్రజల్లో కాగ్రాగ్రనే వున్నారు. ఆయన తమ పుగవనం ఆవంచభవనం చేరుకోవేసరికి చాలాపొద్దుపోయింది.

దీహారు ప్రధాని పర్యటన

పాట్నా, ఫిబ్రవరి 17: శ్రీ నెహ్రూలను 'మరి ప్రాతిపదికలు గల పార్టీ సమ్మిళితదని, ఐనుకటికి ముస్లింలీగ్ కారణంగానే దేశం రెండు ముక్కలైందని, పందవర్ష ప్రణాళికలతో అతిత్వరగా దేశం పురోగమిస్తున్నందున, తిరిగి కాంగ్రెసును గెలిపించడం ద్వారానే ఆ ప్రణాళికలు విజయవంతంగా కొనసాగగలవని బోధపరిచారు. ప్రగతికావాలనుకునే వారంతా కాంగ్రెసుకు పునః అధికారమివ్వాలని ఆయన హెచ్చరించారు.

"ఈ చోటునుంచే ఏభై సంవత్సరాల క్రితం నేను నా రాజకీయ జీవితాన్ని ప్రారంభించాను. నాడు జమీందారీ తాలూక్‌జారీల హుకుంపుండేది. అదే నన్ను కదిలించి యిందుకు ప్రేరేపించింది. నేడు ఆబాధలులేవు. స్

శ్రీశైల జీర్ణోద్ధరణ నిధి

శ్రీశైలం జగద్విఖ్యాతమైన దివ్యక్షేత్రం. ఈ పుణ్యక్షేత్రం భక్తకోటికి ఇంకా బాగా అందుబాటులోకి రావాలన్నా, భక్తులు తదితరులు ఏటికి ఏడాది దీన్ని సందర్శించేభాగ్యం కావాలన్నా ఈ మహాక్షేత్రంలో అనేక సౌకర్యాలు, వసతులు ఏర్పడవలసిన అవసరం ఎంతైనా వున్నది. కనీసం 12 లక్షలరూపాయలైనా వుంటేనే గాని ఈ పని నేరవేరదని భావించి ప్రభుత్వం ప్రత్యేక సంఘ సియామకం ద్వారా శ్రీశైల మల్లికార్జున స్వామి పునరుద్ధరణ కార్యక్రమాలపానికి ఉద్యమించింది. పరమపవిత్రమైన ఈ మహాక్షేత్ర జీర్ణోద్ధరణకై జరుగుతున్నది సేకరణ కృషిని విరాళాలు రైన పిన్నలు, పెద్దలు, భక్తులు, సంస్థలు, యథాశక్తి విరాళాలు ఇచ్చి, జయప్రదం చేయవలసిందని ఆంధ్రపత్రిక విజ్ఞప్తి చేస్తున్నది.

విరాళాలు పంపేవారు సెం, 7 తంబుచెట్టివీధి అడ్రసుకు పంపాలి

జార్జియాన్ వాణిజ్య ప్రాంతం దగ్ధపటులం

బ్రిటిష్‌గయానాఅంతటా అసాధారణ స్థితి : 5 గురి మృతి 100 మందికి గాయాలు

జార్జిగయానా, ఫిబ్రవరి 17 : జార్జిటౌన్‌లో కర్ఫ్యూ పరిస్థితులు విర్రవీగుతుండగా, బ్రిటిష్‌గయానా అంతటా అత్యవసర పరిస్థితిని ప్రకటించారు. కొమ్మలు, వడగాలవల్ల 100 మందికి కళ్ళుకోలడం, 100 మందికి దెబ్బలు తగలడం జరిగింది. బయటకు రానిపోయారని అస్పత్రి అధికారులు చెప్పారు. నగరంలోని ప్రధాన వాణిజ్యప్రాంతంలో అనేకభవనాలు కూడేదయినాయి. అధికారంలో వున్న ప్రోగ్రెసివ్ పీపుల్స్ పార్టీ ప్రధాన కార్యస్థానం "ఫ్రీడం హవుస్" పూర్తిగా దగ్ధమైపోయింది. అనేకగు కొరాలు, ముఖ్యంగా ఈనిండియన్లకు చెందినవి దోచివేయబడినవి.

పోలీసులు, సైనికులు, మంటల వార్పిళ్లు, పరిస్థితి వారిఆదుపులో వున్నట్లు తాజావార్త. మంటలు వ్యాపించకుండా కాకలను రక్షించే ప్రయత్నంలో అరుణాంచీలు, స్కూలర్లు, కేవుకు పనిపాం లోనే మునిగిపోయాయి. నగరంలో మొత్తం అస్తివిష్టం 1 కోటి 4 లక్షల పౌండ్లు స్టెర్లింగులు వుంటుందనిఅంచనా వేశారు.

గవర్నరు సర్ రాల్ఫ్ రాఫేలియోలో మాట్లాడుతూ సభలు, పూజలేగింపులు రద్దుచేసుకోవలసిందిగా అన్నిపక్షాలకు విజ్ఞప్తిచేశారు. అత్యవసర పరిస్థితి ప్రకటనకుగల కారణాలను తెలిపారు. లేన అనుచరులను శాంతంగా వుండమని మామూలు కార్యకలాపాలు సాగించుకోమని ప్రధాని శ్రీ చెడ్డీజగన్ గవర్నరు ద్వారా ఒకవిజ్ఞప్తి చేశారు.

1962 బడ్జెట్ ప్రతిపాదనలవల్ల ఈ అల్లర్లు సంభవించాయి. నిర్బంధ పొదుపు, అదనపు పన్నులు ఇందులో ప్రధాన వివాదాంశాలు. కార్మిక సంఘాలు వీటిని నిరసించాయి.

విద్యుత్‌కేంద్రం కార్మికులు తమ కేంద్రాన్నే ధ్వంసంచేయ ప్రారంభించారు. కిటికీల అద్దాలు పగలగొట్టారు. బ్రిటిష్‌గయానాకు అదనపు సైన్యాలను ఉరికిస్తున్నట్లు లండన్‌లో రక్షణశాఖ ప్రతినిధి చెప్పారు.

డచ్చిగయానా ప్రభుత్వం తన పరిహద్దులవద్ద బందోబస్తు చేసింది. రెండింటినీ కొరాంటైనేసి వేగచేస్తున్నది. బ్రిటిష్‌గయానానుంచి 86 మంది డచ్చివారిని ఇక్కడికి తీసుకువచ్చారు.

పాకిస్తాన్లో ఏప్రిల్ [illegible] ఎన్నికలు

కరాచీ, ఫిబ్రవరి 17: పాకిస్తాన్ కొత్త రాజ్యాంగంక్రింద పార్లమెంటుకూ, రాష్ట్రీయ శాసనసభలకూ ఎన్నికలు ఏప్రిల్ చివరిలో జరపాలని ప్రస్తుతానికి ఒకనిర్ణయంచేశారు. సైనిక శాసనంద్వారా ప్రవేశపెట్టబడిన ప్రాతిపదికప్రజాస్వామ్యాల సభ్యులు ఈ ఎన్నికలకు పోటీలేకుండా వుంటారు.

నిషేధించబడిన చేమలీగ అధ్యక్షుడు లాల్ ఖాన్‌ను లాహోరులో నివసించరాదని బహిష్కరిస్తూ ఉత్తర్వు చేశారు.

కావలెను

హిందూస్థాన్ లీవర్ లిమిటెడ్ తమచేతయారుచేయబడిన ఒక పదార్థము విక్రయమై నిజామాబాద్‌లోని [illegible] తాత్కాలికంగా [illegible] స్త్రీలను ఉద్యోగములో నియమించుకున్నారు. ఈ ఉద్యోగములకు పట్టభద్రురాండ్రకు ప్రాధాన్యత చూపబడును. అయినా మెట్రిక్యులేట్లు దరఖాస్తులు కూడా ఆలోచింపబడును. అభ్యర్థినులు స్థానిక భాషలను ధారాళముగా మాట్లాడ కలిగియుండవలెను. హిందీ, ఇంగ్లీషులందు ప్రవేశమున్న అదన అర్హతగా వుండగలదు. జీతం: డిమాన్‌స్ట్రేటర్లకు రు. 200. జట్టు నాయకురాలికి రు 250 నెలకు జీతమున్నూ మరియు దినబత్తెం క్రింద రు 1-50 లున్నూ యివ్వబడును. నిజామాబాద్‌లోనే ఇంటర్వ్యూలు జరుగును. ఎన్నుకోబడని అభ్యర్థినులలో ఎట్టి ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపబడవు. దరఖాస్తు చేయువారు తమ దరఖాస్తులను "హిందూస్థాన్ లీవర్ లిమిటెడ్, సోప్ డివిజన్, పి.బి. బాక్సు నెం.409, బాంబే-1, వారికి 1962 ఫిబ్రవరి 24 వ తేదీకి మించకుండా చేరేట్లుపంపవలెను. కవరుపై "దరఖాస్తు" అని గుర్తించి పంపాలి.

ఉచితము

"కాశ్మీర్ బ్యూటీ" చేనేతచీర ఒకటి రు 8 లకును, 2 రు 13లకును, 4 రు 21కి పొందండి. పోస్టు బీజుచీరలు. 4 చీరలు కొనే వారికి కొత్త సంవత్సరపు పాకెట్ డైరీ, ఒకబ్లాస్ ఫ్రీగా ఉచితము.

SATISH & CO (A.P.M)
Jama Masjid, Delhi-6.



ప్రతి పట్టణంలోను స్టాకిస్టులు కావలెను

సింహావలోకనం

భారత్ ఎన్నికలప్రాముఖ్యం

★ [మహీచంద్ర] ★

భారత రిపబ్లిక్ అవతరించిన నివత మూడవసారిగా దేశవ్యాప్తంగా జరుగనున్న ఈ ఎన్నికలు ప్రత్యేక ప్రాముఖ్యాన్ని గడించుకున్నవి. ప్రపంచంలోకల్లా పెద్ద ప్రజాస్వామ్యదేశమైన భారతదేశంలో ఈ ఎన్నికలు ఈపాలి పట్టిన కొంగాళ్ళలో పోలింగుతో ప్రారంభం కానున్నవి. గతంలోవలెనే సాధారణ పోటర్లు-వీరిలో అధిక సంఖ్యాకులు రైతులు తమ ఆలోచనా శక్తి, నేర్పు, ప్రదర్శించి తమ విమర్శకులను తమ తీర్పుతో ఆశ్చర్యపరుస్తారు.

పోటర్ల సంఖ్య చాలా అధికం. మూడు మూలలకంటా వ్యాపించివున్నారు. కులమత ప్రాంతీయ శక్తుల ప్రభావం ఎక్కువగా వుంటుంది.

ప్రజాస్వామ్య విరుద్ధమయిన కలతలు అనేకం కానవస్తున్నా ఇక్కడ వయోజన పోటింగేదీ వున్నది. మొదట్లో దీనిని ప్రవేశపెట్టినపుడు కొంత రభస బయలుదేరింది.

గత రెండు ఎన్నికలూ చాలావరకు ప్రశాంతంగానే జరిగాయి. పోలింగు పెరుగుతూనే, అంతకు ముందుగానే ఏవయినా ఘటనలు జరిగివుంటే భారత దేశంవంటి విశాలమైన దేశంలో అట్టివి త్రోసిపేయదగిన కేసులని. చెప్పవచ్చు. కాంగ్రెసుకు కేంద్రంలోను, అనేక రాష్ట్రాలలోనూ అధికారం కట్టబెట్టారంటే పోటర్లు తమ విచక్షణతో ఇవ్వగలిగారని తోస్తోయారని చెప్పవచ్చు. ప్రజావిశ్వాసం లేనివారిని తొలగించి వేయడం కూడా ఆ సందర్భంలో జరిగింది.

భారత పాకిస్తాన్ ప్రజల మనస్తత్వాలు, లక్షణాలు, అర్హతలు, అన్నీ ఒకటేనా? అయినా పాకిస్తాన్‌లో ఈసారికి దేశవ్యాప్త ఎన్నికలంటూ జరుగలేదు. భారతదేశం మరి ఈ అవకాశం ఎలా వచ్చింది? అది దేశ రాజకీయ నాయకత్వంలోవుంది. పైగా ప్రధాన పక్షమయిన కాంగ్రెసు చరిత్ర ప్రాముఖ్యంగలది. దానిచేట్లు బాగా పాతుకుపోయి వున్నాయి. పాకిస్తాన్‌లో ముస్లింలీగ్ అలాకాదు. అందువల్ల నే అక్కడ లీగ్ అంతరించి పోయింది.

* * *

కరర, ఒరిస్సాలను తాత్కాలికంగా మినహాయిస్తే, తతిమా దేశమంతటా కాంగ్రెసు అధికాంశలో వున్నప్పటికీ అధికారపక్షం చెప్పుకున్నంత తీవ్రంగా ఏమీ లేదు దేశ రాజకీయ పరిస్థితి.

కాంగ్రెసు వ్యవస్థలోను, ఆశయాలలోను పోలెడు మార్పులు జరిగాయి. అయినా ఒకేపార్టీ రెండుమూడుపార్టు అధికారంలో వుండటం భారతప్రజాస్వామ్యానికి విచిత్రమయిన లక్షణంకాదు. బ్రిటన్, అమెరికాలకు కూడా అలవాటే.

భారత్‌లో ఇతర రాజకీయపక్షాల పెరుగుదల క్రమపద్ధతిలో లేదు. పైగా సంస్థ అనేకవిధులుగా పోగొట్టుకుంటుంది.

ప్రజాసోషలిస్టుపార్టీ సోషలిస్టు శక్తులకు కేంద్రంకాదు. దానిలో ప్రముఖులయినవారు అంతా ఎవరూ లేరు. కనుక కాంగ్రెసు ఇక తన అతివాద తత్వం అన్నిచోట్ల వ్యాపింపజేయవచ్చు. అంటే దేశ ప్రజల చివరకు కాంగ్రెసుకో కమ్యూనిస్టులకో వరించాలా? లేక జనసంఘాన్ని ఎన్నుకోవాలా? అనే ప్రశ్నను ఎదుర్కొంటారు.

ఆ సమయం ఇప్పుడురాలేదు. పైగా ఎన్నికలలో తిన్న దెబ్బలకు కట్టుకట్టుకుంటూ ప్రజాసోషలిస్టుపార్టీ తన ఇంటిని శుభ్రపరుచుకుంటుంది.

రష్యా చైనాల విభేధాలు

రష్యా - చైనాలమధ్య మనకు అర్థంగాని గొడవలేవో చాలా పొసుగుతున్నాయి. రెండుదేశాల పార్టీలకు తీవ్ర అభిప్రాయ భేదాలు కలవన్న సంగతి నిర్వివాదాంశం.

22 వ పార్టీ కాంగ్రెసు అయ్యాక రెండుదేశాల పత్రికల్లోనూ చాలా తీవ్రస్థాయిలో వ్రాసుకున్నారు. అయితే ఇద్దరూ తగాదా పరిష్కారం చేసుకోవాలని నిశ్చయించుకున్నారో లేదో మనకు తెలియదు. సోవియట్ కమ్యూనిస్టుపార్టీ కేంద్రసంఘం సమావేశాలతోపాటు చాలా పార్టీ సమావేశాలు మాత్రం జరిగాయి. బయటికిమాత్రం వ్యవసాయం, విద్య, గురించి చర్చించామని చెప్పారు. కాని చైనాతో విభేదాలగురించి చర్చించినట్లు స్పష్టంగా తేలుతున్నది.

కొందరు ఈ చైనా తగాదా సుఖయట పెట్టేయాలని సూచించారు. కొందరు ఓర్పు నిదానం అవసరమని వాదించారు. ఏమయినా అంతా 22 వ కాంగ్రెసు విధానాలను ఆమోదించారు.

ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమంలో సమైక్యత సంక్షోభావం, దృష్ట్యా ఈ వ్యవహారంలో ఓర్పులోజాగ్రత్తఅవసరమని కొంతమంది యూరపియన్ కమ్యూనిస్టులు సలహా ఇచ్చారు.

* * *

చైనాలో కూడా పార్టీ క్రింది శాఖలలో ఇలాంటి చర్చ జరుగుతున్నదని ఇదివరకే కమ్యూనిస్టు దౌత్యవర్గాల ద్వారా తెలుస్తున్నది.

అదలా చైనా కమ్యూనిజం కాలక్రమేణ పట్టుమారుతుంది. అయినా ఇటీవల కేంద్ర సంఘ సమావేశంలో కుండబ్రద్దలు గొట్టినట్లు అంతా మాట్లాడటం మనకొక్క స్పష్టమైన ఆశ్చర్యం కలిగించవచ్చు.

22 వ కాంగ్రెసు విశేషాలు వీరు చర్చించారు. బహుశా కొద్దిమందే వీటిని శ్రద్ధగా పరిశీలించాలని కోరారు. ఎట్టి చర్యకూ దిగకపోవడం కూడా సూచించారు. 22 వ కాంగ్రెసులో చెప్పినది అంతా చెడ్డదికాదని, ఉదాహరణకి ఆర్థిక కార్యక్రమం మంచిదేనని చెప్పారు.

పాశ్చాత్యదేశాలతో శాంతిగా నే పోవాలని, అయినా అధిక సంఖ్యాకులు కొంచెం పిర్చుపడించాలని సలహా ఇచ్చారు. వారుకూడా అలాగే మాట్లాడారు. మరో సమావేశానికి చివరి వాయిదా వేశారు. అదికూడా జరిగింది. కాని ఏం చర్చించారో తెలియరాలేదు.

మార్చి రెండు పార్టీలు తిరిగి చర్చలు సాగిస్తాయి. ఆరోజాన్ సోవియట్ పార్టీ కేంద్రసంఘం సమావేశమవుతుంది. అదే సమయంలో చైనా ప్రజా కాంగ్రెసుకూడా ప్రారంభమవుతుంది. దానితో తేలిపోతుంది, విరిద్దరూ ఒకరిపై ఒకరు బాహాటంగా విసుర్లు ప్రారంభించేది, లేక మంచి ఇరుగు పొరుగుగా వుండేది!

మీ దిగుమతి లైసెన్సు మీదనే

స్పానిష్ దేశమునకు పంపిన

అక్రిలిక్ ప్లాస్టిక్ షీట్లు

(ACRYLIC PLASTIC SHEETS)

పి. ఓ. పి. & సొల్యూషన్ ఫినిష్ తెప్పించుకోవచ్చు.

దిగుమతి లైసెన్సు గలవారు వెంటనే మాతో సంప్రదించండి:

M/s NOBLE PLASTIC WORKS,
22, Mangesh Shenoy Street, Fort, BOMBAY-1.
Phone : 261172

శుభవార్త

మా అభిమానులకు ఎల్లవేళల అందుబాటులో నుండుటకుగాను మా బ్రాంచి ఒకటి విజయవాడ-2. వీరూరు రోడ్డులో కాంగ్రెసు ఆఫీసువద్ద ఏర్పాటు చేసినట్లు తెలియజేయుటకు సంతసించుచున్నాము.



ఆంధ్రా సేఫ్ కంపెనీ,
సరస్వతి టాకీస్ రోడ్డు,
విజయవాడ-1.
బ్రాంచి : మెయిన్ రోడ్డు-చీరాల

N.V.K.R.

'అనాసిన్'

అందరి నాలుగు మందులతో

నొప్పిని నివారించును | నరములను శమనపరచును | నీరసమును పోగొట్టును | జ్వరమును తగ్గించును

'అనాసిన్' వైద్యుని సురక్షితమైన పొడర నిర్ణయమువలె వైజ్ఞానికంగా తూచబడిన అందరి వాడుగు మందులతో నొప్పిని అతి వేగముగను, పూర్తిగను నివారించును. అనాసిన్ (1) తల నొప్పి, జలుబు, జ్వరము, పన్ను నొప్పి, ఒళ్ళు నొప్పులను అతి వేగముగ నివారించును. (2) నరముల పోటులను శమనపరచి — మీకు సౌఖ్యంగా విశ్రాంతి నిచ్చును.) (3) నీరసమును పోగొట్టును (4) జ్వరమును తగ్గించును. అనాసిన్ అందరి వాడుగు మందులతో నొప్పి నివారణకు చాలా మేలైనది. 'అనాసిన్'ను ఎల్లప్పుడూ ఇంట్లో వుంచుకోండి.

Registered User: GEOFFREY MANNERS & CO. LIMITED

కాంగ్రెసుకు ఇచ్చే ఓట్లు క్రమాభివృద్ధికిచ్చే ఓట్లే

శ్రీ మందుముల విజ్ఞప్తి: కమ్యూనిస్టుల గెలుపు అరాచకానికి దారేనని హెచ్చరిక

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 18 :— "కమ్యూనిస్టు పక్షానికి ఇచ్చే ఓటు అరాచకానికి ఇచ్చే ఓటు. కాంగ్రెసుకు ఇచ్చే ఓటు క్రమాభివృద్ధికి శాంతి భద్రతలకు సుస్థిరప్రభుత్వ స్థాపనకు ఇచ్చే ఓటు" అని ఆంధ్రప్రదేశ్ పురపాలక సంఘాల మంత్రి శ్రీ మందుముల నరసింగరావు నిన్న రాత్రి మంథెనలో జరిగిన బ్రహ్మాండమైన బహిరంగసభలో మాట్లాడుతూ చెప్పారు. ఈ సభకు ఈ నియోజకవర్గమునుండి పోటీచేస్తున్న కాంగ్రెసు అభ్యర్థి శ్రీ పి. వి. నరసింహారావు అధ్యక్షత వహించారు.

ప్రతిపక్ష కాంగ్రెసు కార్యదర్శి శ్రీ పట్టూరి బసవరాజు, శ్రీ నరసింహారావును కాగ్రెండుమువల్ల కాంగ్రెసుకు ఓటు వేయడమువల్ల ప్రజలకు కాస్తు ప్రయోజనము వుంటుందని కమ్యూనిస్టులకుగాని, స్వతంత్రులకుగాని ఇచ్చే ఓటే ప్రయోజకరమని చెప్పారు.

మంత్రి నరసింగరావు ఇల్లా చెప్పారు: "మంథెన పవిత్ర గౌతమీతీరాన వుంది. తరతరాలుగా మహావేద పండితులకు, విద్వాంసులకు పుట్టిల్లు. వేదమే భగవత్ స్వరూపము. అట్టి వేదయాగులకు నిలయమైన మంథెన వాస్తవ్యులు యావత్తుయుక్త విచక్షణతో లిగి కాంగ్రెసు అభ్యర్థి, అసమాన మేధావి బిన శ్రీ పి.వి. నరసింహారావుకే ఓటు ఇవ్వగలరని తెలుసున్నాను. స్వతంత్రుడైన శ్రీ జి. శ్రీరాములకు ఇచ్చే ఓటు [illegible] వుంటుంది. [illegible] వాయిస్తూ వుంటే ఒక చిలుక కూర్చుని ముద్దులొలుకుతూ పలుకుతానంటే ఎంత ప్రయోజనము వుంటుందో స్వతంత్రుని పంపితే అంత ప్రయోజనం. తనకు ఓటు చేయకపోతే తలలు తీస్తామని మహాదేవపురం అడవుల్లో కమ్యూనిస్టు అభ్యర్థి చెపుతున్నారట. అట్టి హింసా కృత్యాన్ని చేన్ని ప్రభుత్వము సాగనివ్వదని, అరాచకమవుతుందని చెపుతున్నాను. నరసింహారావు మనకు పెంచలేనకు ఎంతో కృషిచేశారు. గోదావరి వరద బాధితులకు సహాయం చేశారు. అనేక కాలేజు కమిటీలలో ప్రభుత్వానికి తలలోని నాలుక వలె వున్నారు. కాంగ్రెసుకు ఓటుచేస్తే సుస్థిరమైన ప్రభుత్వముపిగ్పడి గ్రామాలు క్రమముగా వృద్ధి కావలవు.

శ్రీ పి. వి. నరసింహారావు పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ పి. కిషన్ మంథెనలో జరిగిన అభ్యుదయ కృషిని వివరించారు. శ్రీ కె. రామన్న అవధాని కాంగ్రెసుకే ఓటు చేయాలన్నారు. నరసింహారావు పాఠశాల ఎందుకు ఏర్పడలేదని అడిగిన ప్రశ్నకు క్రమముగా అతి రాగల దని సమాధానము ఇవ్వబడింది. మారిజనులకు, వరద బాధితులకు ప్రభుత్వము సహాయం చేశారని, ఇతరులకు సహాయము లభ్యముగాక పోవడానికి మంథెన పురపాలక సంఘమువారి సహాయ నిరాకరణమే కారణమనీ శ్రీ నరసింహారావు చెప్పారు.

శ్రీ మందుముల నరసింగరావు బేగంపేటలో జరిగిన బ్రహ్మాండమైన బహిరంగసభలో శ్రీ పి. వి. నరసింగరావుకు ఓటు చేయాలని చెప్పారు.

గంజిపడిగలో జరిగిన సభలో కాంగ్రెసు బలపర్చవలసిన అవసరాన్ని చెప్పారు. మంథెనలో కాంగ్రెసు వారు బ్రహ్మాండమైన ఊరేగింపు జరిపారు.

హాంబర్గులో తుఫాను, వరదల భీభత్సం: 50 మంది మృతి

రోడ్లు, ఇళ్ళు వాకిళ్ళు జలమయం; వేలాదిమంది నిరాశ్రయులు

హాంబర్గు, ఫిబ్రవరి 17: హాంబర్గు సముద్రతీర పట్టణంలో తుఫానుగాలులు, వరదల భీభత్సంలో చిక్కుకొని 50 మంది దుర్మరణం పాలయ్యారని, 40 వేలమంది ఇళ్ళు వాకిళ్ళూ జలమయమవడంతో ఇంటికప్పులమీద, చెట్ల కొమ్మలమీద ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకొని గడుపుతున్నారని తెలుస్తోంది. 1825 తరువాత ఈ తీరంలో ఇంతటి భీభత్సం మొప్పుడూ జరుగలేదు.

ఉత్తర సముద్రం పొంగి, పశ్చిమ జర్మనీతీరం గుండావున్న గట్లను మిచ్చిన్నంచేసి నీరు రోడ్లమీదకు వచ్చేసింది. గంటకు 100 మైళ్ల వేగంతో వస్తున్న తుఫానుగాలులకు ఎట్టి, బ్రిటిష్ నౌకలు హాంబర్గు కంటైనర్ పట్టణాలలో ప్రవేశించాయి.

పశ్చిమజర్మనీ ఓడరేవు లన్నింటిలోకి పెద్దదయిన హాంబర్గు పట్టణంలో దాదాపు 40 వేలమంది నిర్వాసితులయినారు. నాలుగు మృతదేహాలను పోలీసులు బయటికితీశారు. ఇంటికప్పుల మీద, చెట్లమీద కొన్నివేలు కనపడ్డాయని మాసీనవాళ్లు చెబుతున్నారు.

పోలీసులు, బ్రిటిషు రాయల్ ఇంజనీర్లు, రక్షణదళాలు నిరాశ్రయులయిన వారికి పునరావాసం కల్పించడానికి బోటులు వేసుకుని వారిని సురక్షిత ప్రదేశాలకు చేరవేస్తున్నారు. గాయపడినవారికి వెంటనే చికిత్స చేయడానికి పాఠశాలల్లో అస్పత్రులు తెరిచారు.

ఇళ్లచుట్టూ వచ్చిన ముళ్ళకంచెలలో బోట్లు చిక్కుకుని ప్రమాదాలకు దారితీస్తున్నాయి. అయినప్పటికీ దాదాపు 10 వేలమందిని సురక్షిత ప్రాంతాలకు చేరవేశారు.

తూర్పు, పశ్చిమ జెర్మనీ సరిహద్దులకు మధ్య సరిహద్దుగావున్న గోడలో కొంతభాగం తుఫానుగాలులకు కూలిపోయిందని పోలీసులు పల్లడించారు.

ఉల్లిపాలెంలో పోలీసు సిబ్బంది

హైదరాబాదు, ఫిబ్రవరి 17: కృష్ణా జిల్లా దివితాలూకాలోని ఉలిపాలెం గ్రామవాసులలో విద్వేషాలు రేగి మనుషులున్నందున ఖర్చులు వారే భరించే టట్లుగా పోలీసు సిబ్బందిని ఫిబ్రవరి 16 నుంచి మూడు నెలలు వుండాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది.

భోపాల్ విద్యుత్ ఫ్యాక్టరీ సమ్మె

లాఠీ ప్రయోగంలో 85 మందికి గాయాలు

భోపాల్, ఫిబ్రవరి 17 : సమ్మె చేయుచున్న పిప్లానీ విద్యుత్ కర్మాగారం కార్మికులకును, పోలీసులకును మధ్య జరిగిన సంఘర్షణలలో నేడు 12 మంది పోలీసువారితో సహా మొత్తము 85 మంది గాయపడ్డారు.

సమ్మె కొనసాగుతూ వుండే కొద్దీ బిదబిదినము. శాంతిభద్రతలను కాపాడు ప్రయత్నములన్నీ విఫలమైనందున లాఠీ ఛార్జీని, బాష్పవాయు ప్రయోగమును చేయవల్సి వచ్చినట్లు పేర్కొనుచూ ఒక పత్రికా ప్రకటన విడుదలయింది.

ప్రేలుడు రసాయనిక పదార్థములు, వాయువులగల కోర్పుకుపోవు మార్గములోగల భాండారీగోటునుకూడా కార్మికులు నేడు ఎదుర్కొన్నారని ఆ ప్రకటన తెలుపుచున్నది.

శిక్షణ పొందుచున్నవారి హాస్టల్‌లను పోలీసులు పదికి అనేక రౌండ్ల కాల్పులు, రాళ్లను స్వాధీనంచేసుకున్నారు. నేటి సంఘటనలవలన పోలీసులు 650 మందిని నిర్బంధములోనికి తీసుకున్నారు. ఆ ప్రాంతంలో పదొనిమిది గంటల "కర్ఫ్యూ"ను విధించారు.

నేడు గాయపడినవారిలో ఎవరుకూ తీవ్రముగా గాయపడలేదని తెలియుచున్నది.

గవర్నర్ శ్రీ హెచ్. పి. పటాస్కర్ నేడు యీ ఫ్యాక్టరీ ప్రాంతము సందర్శించారు. వారు సలహా ఇచ్చిన ముగ్గురు సభ్యులతో కమిటీ ఏర్పడినది.

రష్యా చైనాల మధ్య సరిహద్దు ఘర్షణ

రష్యా - చైనాల మధ్య సరిహద్దు ఘర్షణ తీవ్రమవుతున్నదని ఆ ప్రకటన తెలుపుచున్నది.

ఇటీవల రష్యా సైనికులు చైనా సరిహద్దులోనికి చొచ్చుకుపోయి, చైనా సైనికులతో ఘర్షణకు దిగినట్లు రష్యా ఆరోపించింది. ఈ ఘర్షణలో చైనా సైనికులు ఒకరు మరణించగా, ఇద్దరు గాయపడినట్లు రష్యా ప్రకటించింది. ఈ ఘర్షణ ఎక్కడ జరిగినదీ రష్యా తెలుపలేదు.

ట్రేడ్ మార్కుల హెచ్చరిక నోటీసు

"టినోపాల్" ట్రేడ్‌మార్కు, టినోపాల్ పెట్ట (దీని బొమ్మను క్రింద చూడవచ్చును) ఇవి, భారతదేశంలో స్విట్జర్‌లాండ్‌లో బాల్ కుచెందిన జె. ఆర్. గెయిగి వారి వ్యక్తిగత ఆస్తులు. "టినోపాల్" ట్రేడ్ మార్కు రిజిస్ట్రేషనుకు సంబంధించిన వివరాలు క్రిందఉదహరించినాము :—

రిజిస్ట్రేషను నెం.	తరగతి	వస్తువులు
134847	1	రా. రోల పరిశ్రమలలో ఉపయోగించే రసాయనిక పదార్థాలు.
181210	3	బట్టల ఉతికే ఎన్నదు పెట్టడం కోసం ఉపయోగించే పదార్థాలు.



సర్వాంగ సౌందర్యానికి
జీవిత రహస్యాలు:- మీ మనస్తత్వమునకు అనేక కామ సూత్రాలు:- ..... రూ. 3-50
యువతి:- స్త్రీలను గురించి అనేక కుతూహల విషయాలు..... రూ. 3-50.
సంతానము:- గర్భనిరోధానికి 60 సమీప సులభ మార్గాలు..... రూ. 3 50
త్రిమూర్తి రహస్యాలు:- వ్యాపారంలో అక్షయ సంపాదించే అనేక కార్యదారులు. రూ. 6-00
దురదృష్టగదర్శిని:- మనసమీపంలోని అభివృద్ధికర ఉద్యోగాలు, వృత్తులు, పాంచే మార్గాలు రూ. 5-00
ఆత్మజ్ఞానము:- శరీరానంతరం రత్నము. గురించిన సమీప భవిష్య పరిశోధనలు. రూ 2-50
బిక్షు ఖర్చులుచితం. క్రింది ఎడ్రస్సుకు వ్రాస్తే వి. పి. ద్వారా మీయింటికి పంపబడును.
02-9270

హేడంజా
HADENSA
మూల వ్యాధులకు.
ప్రతి పోట దొరుకును
02-9270

పూవు మీ అదృష్టం చెప్పగలదు

మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదిన్నీ మీ పరిణామ దర్శనమునుగురించిన్నీ మీరు తెలుసుకొనగోరినట్లయితే ఒక పోస్టు కార్డు పైన మీకు యిష్టమగు ఒక పువ్వు పేరున్నూ, మీరు వ్రాయాలి తేదీ, నెల వివరములున్నూ, మీ పరిణామ చిత్రం నామాయమున్నూ పంటనే వ్రాసి పంపండి. జ్యోతిశాస్త్రము లోని రహస్య గణితము మూలముగా మీరు గుణించి, మీరు కోరు వ్రాసిన తేదీ అగాయతు 12 మాసములలోని మీ యొక్క అదృష్టము, లాభనష్టములు, జీవిత మార్గము, వివాహవిధానములో మీకు జయము కలుగునో, ఉద్యోగం విషయంలో మంచి పెద్దలు, కార్యులు, ఆరోగ్య విషయము, పరదేశగమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీసుఖము, సంతానము, నిధిని క్షేమములు, లాటరీ, అకస్మాత్తుగా లాభము మొదలగువానినిగురించి స్పష్టముగా మూడవారీగా వ్రాసి రు. 1-25 న. పైసలకు మాత్రము వి. పి. గా పంపగలము. (వి.పి. ఛార్జీలు ప్రత్యేకం). దుష్టగ్రహము లేవైనా పున్నయెడల శాంతిచేయు విధానం కూడా తెలుపగలము. వివరములు కూడా పూచీపైన పంపబడును. మేము పంపిన పోస్టులో మీకు తృప్తిగా లేనియెడల పైకము వాపసు. ఒకసారి పరీక్షించండి. అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

Pt. Dev Dutt Shastri, Raj Jyothish (AP-3) JULLUNDUR CITY.

వేగముగనూ సులభముగనూ వ్రాయుటకు
PERMANENT ROYAL BLUE
Iris INK
ఐరిస్ ఇంకు
విలక్షణమైన నలుపు రంగులో
రిసర్చ్ కెమికల్ లాబొరేటరీస్ మద్రాసు & బెంగుళూరు

సేఫ్ డిపాసిట్ లాకర్
అద్దెకు తీసుకొని మీ విలువైన వస్తువులను భద్రపరచుకోండి
ప్రత్యేకించి ఖాంబీలవద్ద నరనమైన రేట్లకు లభించును
SBH
స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్
హెడ్. ఆఫీసు: హైదరాబాద్, దక్కన్ (ఆంధ్రప్రదేశ్)
ఆంధ్రప్రదేశ్, బొంబాయి పట్టణము, మహారాష్ట్రరిపబ్లిక్, మైసూరు రాష్ట్రము & మద్రాసుపట్టణములలోని 75 బ్రాంచీ ఎడ్రస్సులగా నున్న బ్రాంచీలద్వారా మీకు సేవచేయుచున్నది.
SBH-6-TEL

ఆ తెల్లని అడ్డు గోడలనుండి విజయసూచక వాతావరణంలోకి రండి
- వాస్‌మాల్ వాడండి
మీకున్న సెంట్రుకలకుబదులు స్వాభావికమైన నల్లని నిగనిగలాడే కురులను వాస్‌మాల్ మీకు ఇచ్చుటవలని మీరు యువకులుగా కనపడెదరు. యువకోత్సాహంమీలోనోగిపలాడును. మీరు ఎంతో ఆకర్షణీయంగా అనుపమనూ, విజయమార్గంలో సులభాయంగా ముందుకు సాగిపోగలరు. ఇది సెంట్రుకలను పల్లపగ్గుటలోఅసలైనసాధనం. సంట్రుకలను పుష్టి, అందమియ్యగు. వాస్‌మాల్ సెంట్రుకల బహుళ ప్రయోజనకారి.
Vasmol
(ముచ్చటించేటప్పుడు గానీ, సినిమాలో గద్దనూచెగాను, పాడేటప్పుడు వెనుకన్నుంచి చూడ్డ, స్టేజీలపుంటిలో అలంకరించును.
హైదరాబాద్ ఇన్‌స్టిట్యూట్. పి.బి. బాక్సు 1192. బొంబాయి-1.

21 న ఆంధ్రలో పోలింగ్ జరిగే నియోజకవర్గాలు

(1 వ పేజీ తరువాయి)

సామర్లకోట (15) రామచంద్రపురం (16) అనపర్తి (17) అల్లవరం (18) నాగారం.

పశ్చిమ గోదావరి

(19) నరసాపురం (20) అత్తిలి (21) పెంటపాడు (22) గోపాలపురం (23) ఉండి (24) దెందులూరు.

కృష్ణాజిల్లా

(25) గుడివాడ (26) నందిగామ (27) నూజివీడు (28) ఉయ్యూరు (29) నిడుమోలు.

గుంటూరు

(30) రేపల్లె (31) దుగ్గిరాల (32) చీరాల (33) పెదకాకాని (34) మంగళగిరి (35) గురజాల (36) నరసారావుపేట (37) సంతనూతలపాడు.

నెల్లూరు

(38) కందుకూరు (39) నందిపాడు (40) సర్వేపల్లి (41) గూడూరు (42) రాపూరు.

చిత్తూరు

(43) కాళహస్తి (44) సత్యవీడు (45) తవణంపల్లి (46) పలమనేరు (47) మదనపల్లి (48) తిరుపతి.

కడప

(49) రాజంపేట (50) రాయచోటి (51) జమ్మలమడుగు (52) కమలాపురం.

అనంతపురం

(53) నల్లమడ (54) హిందూపురం (55) పుట్లూరు (56) ఉరవకొండ (57) రాయదుర్గం.

కర్నూలు

(58) ఆదోని (59) ఎమ్మిగనూరు (60) కర్నూలు (61) మిడుతూరు (62) ఆళ్ళగడ్డ (63) మార్కాపురం (64) నందికొట్కూరు.

మహబూబ్‌నగర్

(65) ఆత్మకూరు (66) మాడూరు (67) జడ్చర్ల.

హైదరాబాద్ జిల్లా

(68) హైదరాబాదు తూర్పు (69) చేవెళ్ళ (70) పర్గి.

మెదక్

(71) జహీరాబాదు (72) నరసాపూర్ (73) మెదక్ (74) దొమ్మాట్.

నిజామాబాద్

(75) యల్లారెడ్డి (76) బన్సవాడ.

కరీంనగర్

(77) పెదపల్లి (78) జగత్యాల (79) సిరిసిల్ల (80) చొప్పదండి (81) హుజూరాబాద్.

ఖమ్మం

(82) యల్లందు (83) మధిర.

నల్గొండ

(84) నాగారం (85) ఆలేరు (86) నల్గొండ (87) పెదవూర.

22 వ తేదీ

22-వ తేదీ పోలింగు జరిగే నియోజకవర్గాలు:

(1) అచ్చంపేట (2) అలంపురం (3) నిర్మల్ (4) ఆదిలాబాద్ (5) అసిఫాబాద్ (6) ఘనపూర్ (7) చర్యాల (8) మానకొండూర్ (9) చిలందర్లు.

నౌకాదళ రేవుగా మార్మగోవారేవు మార్పు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11: మార్మగోవా రేవును నౌకాదళ రేవుగా మార్చేందుకు రూపొందించిన పథకాలను రక్షణ మంత్రిత్వశాఖ పరిశీలిస్తున్నది.

ప్రస్తుతము రేవులో కొంతభాగము మాత్రమే నౌకాదళానికి కేటాయించారు. పైపథకాల పరిశీలన పూర్తి అయ్యేవరకు నౌకాదళ ప్రధాన కార్యాలయంవారు నౌకాదళ ఉద్యోగులకు గృహనిర్మాణ పథకాలను రూపొందించాలనుకున్నారు. నౌకాదళోద్యోగులకు గోవాలో ప్రత్యేకంగా ఇళ్లను ప్రభుత్వం తీసుకోదలచలేదు.

విమాన వాహక నౌక విక్రాంత్‌ను గోవాలో వుంచేందుకు, నౌకాదళ విమానాలు దబోలిమ్ విమానాశ్రయాన్ని ఉపయోగించు కునేందుకు రూపొందించిన పథకాలను పౌర విమాన శాఖాధికారులతో సంప్రతించి సమన్వయపరచ వలసివుంది. ఎందుకంటే నౌకాదళానికి చెందిన విమానాలు విమానాశ్రయాన్ని ఉపయోగించుకోవాలంటే, విమానాశ్రయం పూర్తిగా నౌకాదళం అధ్వర్యంలో వుండాలి. 'విక్రాంత్' బొంబాయి, గోవా, కొచ్చిన్ రేవులయ్యగ తిరుగుతూ వుంటుంది. నౌకాదళానికి యితర విమానాశ్రయం లేనందున, విక్రాంత్ నౌకపై వుండే 'ఎలైట్' విమానము ప్రస్తుతము కొచ్చిన్ విమానాశ్రయంలో వుంది. 'విక్రాంత్' నౌకకు హెలికాప్టర్ విమానాలను ఖరీదుచేసే ప్రతిపాదనలను కూడా అమలుజరగువలసి వుంది.

మార్మగోవా రేవులో నౌకాదళ ఉద్యోగులకు క్వార్టర్లు కట్టి, మార్మగోవా రేవును నౌకాదళ రేవుగా మార్చితే వాణిజ్యనౌకల రవాణాతగ్గి బొంబాయిలో రద్దీ తగ్గుతుందికూడా.

క్యూబా వెళి: కెనెడీ వెల్లడి

విభేదాల స్వనిక భారత్ విజ్ఞప్తి

వాషింగ్టన్, ఫిబ్రవరి 15: అమెరికా ఖండ రాజ్యవ్యవస్థ (ఓ. ఏ. ఎస్.) తమ దర్బారులలో క్యూబాకు స్థానం వుండకూడదని నిన్న ఓటుదయం నిర్ణయించినట్లు అమెరికా అధ్యక్షుడు శ్రీ కెనెడీ నిన్న నిన్నటి విలేఖరుల గోష్ఠిలో వెల్లడించారు.

అమెరికా రాజ్యవ్యవస్థ మండలి నిర్ణయం కాస్ట్రో ప్రభుత్వం పట్ల ఆయారాజ్యాల వైఖరిభావానికి నిదర్శనమని శ్రీ కెనెడీ అన్నారు.

రూ ఉద్యోధ

క్యూబాపై అమెరికా తలపెట్టిన కొత్త దురాక్రమణవల్ల అంతర్జాతీయ శాంతి భద్రతలకు ముప్పు వాటిల్లిందని క్యూబా చేసిన ఫిర్యాదుపై న్యూయార్క్‌లో సమితి రాజకీయసంఘం సమావేశంలో నిన్న చర్చ జరిగింది.

భారతప్రతినిధి శ్రీ సి. ఎస్. ఝా ప్రసంగిస్తూ శాంతియుత సహజీవనంలో భారత దృక్పథాన్ని వివరించారని క్యూబా అమెరికాలమధ్య సంబంధాలు కూడా ఈ సూత్రంపైనే పట్టాలని ఆశిస్తున్నదని చెప్పారు.

క్యూబాను పిలిచేందుకు అమెరికా ఖండ రాజ్యవ్యవస్థ మండలిచేసిన తీర్మానాన్ని ఆయన సమర్థిస్తూ ఒక రాజ్యం యొక్క సాంఘిక, రాజకీయవ్యవస్థను మార్చివేసేందుకు ఒత్తిడిచెయ్యడం తగదన్నారు.

విశ్వరాజ్యసమితి ప్రణాళికలో ని అంతర్జాతీయ సంబంధాల సూత్రాలకు కాక పరేనియా మాలి తియాను చేసుకోడాన్ని కూడా ఆయన సమర్థించారు. అమెరికాకుంటి దాడి విషయమై క్యూబా భయపడడం సమంజసమే నన్నారు.

అమెరికా ఖండరాజ్య వ్యవస్థమండలి సమావేశంలో క్యూబా పిలి తీర్మానం చర్చకు వచ్చిన సమయంలోనే క్యూబా ప్రతినిధి శ్రీ లెచూగా ఇమేమే ఈ సంస్థలో వుండబోము" అని చెప్పి సభాస్థలి నుంచి నిష్క్రమించారు.

కుటుంబ నియంత్రణపట్ల కేథలిక్ బిషప్పుల ప్రతికూలత

ప్రజలకు నైతిక విజ్ఞానం కల్గించటానికి చర్చి కృషి

బెంగుళూరు, ఫిబ్రవరి 18: భారత కేథలిక్ బిషప్పుల సమావేశం ప్రత్యేకంగా ఎన్నుకున్న స్థాయీసమితి కుటుంబ నియంత్రణను వ్యతిరేకించింది. ఇటీవల ఏడురోజులుగా జరుగుతున్న సమితిసమావేశం నేటితో ముగిసింది.

సమావేశం చేసిన ప్రకటన జారీ చేసింది. దురదృష్టవశాత్తు కుటుంబ నియంత్రణోద్యమాన్ని భారతదేశం అధికారపూర్వకంగా కొనసాగిస్తున్నదని ఆ ఉద్యమాన్ని కొండాడువలసియున్నదని దర్శిత ఇన్న వివిధ సంస్థలద్వారా ప్రజలకు ఈ ఉద్యమంలోని నైతిక విషయాలపై సంపూర్ణ జ్ఞానాన్ని కలిగిస్తున్నదని ప్రకటన పేర్కొన్నది.

బదులను జాతీయంచేసే ధోరణి పెరిగిపోతూవుండటాన్ని సమావేశం గమనించింది. పాఠ్యగ్రంథాలను జాతీయం చేయటం పట్ల సమావేశం తన ఆందోళన వ్యక్తంచేసింది.

భారతదేశం పంచవర్ష ప్రణాళికల ద్వారా సాంఘిక సమస్యను ఏవిధంగా పరిష్కరిస్తున్నదో సభ్యులలో ఒకరు ప్రత్యేకంగా పరిశీలించి నివేదిక సమర్పించారు. వారి నివేదిక ననుసరించి దారిద్ర్యం, గృహనిర్మాణ, వేతనాలు తదితర సమస్యలను సమావేశం చర్చించింది.

చర్చి, దేశాల అభివృద్ధికి మనకున్న సంపదలను ఏవిధంగా సద్వినియోగం చేయవచ్చునో మరొకటి అ చరణసాధ్యమైన సూచనలిచ్చారు.

దేశంలో పరిశ్రమల స్థాపన చర్చికి పెక్కుకేంద్రాలతో అసంఖ్యాకమైన సమస్యలను తెచ్చి పెడుతున్నది. గ్రామాలు వదలి జిల్లాలకు వచ్చిన వేలాది కేథలిక్కులను ప్రత్యేక అధ్యాత్మిక జ్ఞానబోధన, వారి సంతానానికి కేథలిక్ విద్యాభ్యాసం అవసరమై వున్నాయి.

సన్యాసాశ్రమం స్వీకరించగోరే క్రైస్తవులను మానవాళికొరకు సర్వం అంకితమిచ్చి సేవచేయగల సమర్థులుగా తయారు చేయటానికి అవలంబించవలసిన పద్ధతులను ఒకరు పరిశీలించారు.

కొయింబ్రా జాన్స్ విద్యాకళాశాల, ఆస్పత్రి నిర్మాణ ప్రణాళికలో పొగిన అభివృద్ధిని సమావేశం సంతృప్తిగా పరిశీలించింది.

150 ఇళ్ళతో చలిమంట

హైదరాబాదు, ఫిబ్రవరి 17: ఇద్దరు కుర్రాళ్ళు చలికాచుకు నేందుకు తాటాకులతో వేసుకున్న మంట మరి 150 ఇళ్ళను కాల్చిన ఉదంతం నేడిక్కడ తెలియవచ్చింది.

నెల్లూరు జిల్లాలోని దర్శిమండలపు గ్రామంలో గత గురువారం ప్రొద్దున్నే నాలు గయిదేళ్లున్న ఇద్దరు కుర్రవాళ్లు కొద్దిగా చెత్తా, కాగితం పోగు చేసి చలిమంట వెలిగించారు. ఒక్కసారిగా గాలి రివ్వునవీచి మంటలో కొంతభాగం పట్టి ఒక ఇంటిమీద పడింది. గాలి వాటం ఎటువైపువుంటే అటువైపు కల్లా మంట వ్రాకి 2 గంటలలోపల మొత్తం 150 ఇళ్లను అగ్ని చేపుడికి ఆహుతిచేసింది.

ఒక వృద్ధురాలు మంటలయినా లెక్కచేయకుండా ఇంట్లో చిక్కుకున్న పిల్లలను రక్షించింది. ఆమెకు గాయాలుకూడా తగిలినాయి.

కొండను దొలిచే 5 గురు కూలీల మృతి

ఆకస్మిక భూపతనం కారణమని వెల్లడి

కోజికోడ్, ఫిబ్రవరి 14: కోజికోడ్-మావూర్ రోడ్డు ప్రాజెక్టులో మట్టి త్రవ్వకపు పనిలో నియుక్తులైన 5 గురు కూలీలు నేడు దుర్మరణం పాలయ్యారు. వారు ఇచటికి 6 మైళ్ళ దూరంలోవున్న ఒక కొండ ఏటవాలు ప్రదేశం 60 అడుగుల పొడవునా పనిచేస్తూ ప్రమాదవశాత్తు మట్టిచే కప్పబడిపోయారు. ఈ 5 గురుకాక మరొకరు కూడా మట్టిలో కూరుకొనిపోయి మరణించి ఉండవచ్చునని భావిస్తున్నారు. ఈ ప్రమాదంలో ఒకరికి గాయాలు తగిలాయి. అతడు ప్రమాదస్థలంనుండి గాయాలతో లేచివచ్చి పారిపోయాడు. తత్పశ్చాత్ వైద్యకళాశాల ఆస్పత్రిలో అతనిని చేర్చారు.

పోలీసులు, ఇంజనీరింగ్ సిబ్బంది సహాయంతో 5 కూలీల శవాలు లభ్యమయ్యాయి. రక్షణ కార్యక్రమం ఇంకా కొనసాగుతున్నది.

కొండనుండి ఆకస్మికంగా, అశించని విధంగా భూపతనం జరగటంవల్ల ప్రమాదం సంభవించినట్టు తెలుస్తున్నది.

గిజెంగాను తుదముట్టించే ఉద్దేశంలేదని అదౌలా హామీ

మాజీ ఉపప్రధానిపట్ల ప్రభుత్వం వ్యవహార ధోరణికి పార్లమెంటు సమ్మతి

లియొపాల్డ్‌విల్లే, ఫిబ్రవరి 13: పదభ్రష్టుడైన ఉపప్రధాని అంటోనీ గిజెంగాను తుదముట్టించే ఉద్దేశం ప్రభుత్వానికి లేదని కాంగ్రెసు ప్రధాని నిన్న పార్లమెంటు దిదువ సభలో హామీ ఇచ్చారు.

అటువంటి పథకాలు గిజెంగా విషయంలో ప్రభుత్వం అవలంబించిన విధానాన్ని ఆక్షేపించి, ప్రభుత్వంలో విశ్వాసం పెల్లడించారు. ఇందుకుసంబంధించిన ప్రతిపాదనకు 76 మంది ఆమోదం తెలుపగా, 10 మంది ప్రతికూలం పెల్లడించారు.

ఇరియన్ సమస్యపై అమెరికా ఇండోనీషియాను బలపర్చుదట

బాండుంగ్‌లో రాబర్ట్ కెనెడీ ప్రకటన

జకార్తా, ఫిబ్రవరి 17: పశ్చిమ ఇరియన్ విషయంలో అమెరికా ఇండోనీషియా పక్షం వహించదని అమెరికా న్యాయశాఖ మంత్రి, అధ్యక్షుడు కెనెడీ సోదరుడూ అయిన రాబర్ట్ కెనెడీ నేడు పల్లడించారు.

పశ్చిమ జావాలోని బాండుంగ్‌లో 5000 మంది విద్యార్థులు పాల్గొన్న సభలో ఆయన, ఈ సమస్య సమరసంగా పరిష్కారం కాగలదనే అమెరికా ఆశిస్తున్నదనీ, తటస్థంగా వుండే పరిష్కారానికి కాయాశక్తులా కృషిచేస్తుందనీ అన్నారు.

ఈ సమస్య కారణంగా అమెరికా హాలెండ్‌తో తనకు వున్న సంబంధాంధ్యాలను పెడగొట్టుకోలంటం దను కోవటం 'వెర్రి' అని కూడా ఆయన అన్నారు.

శ్రీ కెనెడీ ఈ అభిప్రాయాలు పల్లడించినప్పుడు విద్యార్థులు గేలి చేస్తూ కేకలు వేశారు. దాన్ని మీద పట ఆయన, అల్లరిపల్లలవలె ప్రవర్తించరాదనీ, పరిపక్వత ప్రదర్శించాలనీ విద్యార్థులను మందలించారు.

'మీకోసం అంటే మీకు ప్రేమ వుంటుంది. అది మీకు తెలుసు. మీరు కూడా ప్రపంచశాంతి కావాలని వుంది. మీరంటే మాకు ఇష్టం. మీరన్నా, మీ జీవితపద్ధతి అన్నా మాకు ఎంతో అనురాగం వుంది. అంతమాత్రాన ఈ విషయంలో మేము మీపక్షం వహించాలని అనుకోరాదు. ఇండోనీషియాతోనూ నెదర్లాండ్స్‌తోనూ ఇంకా సమంగా వ్యవహరించాలి కొద్దిదేశాలలో మాదొకటి అని మీరు గ్రహించాలి' అని శ్రీ కెనెడీ అన్నారు.

తూర్పుజావాలోని సురబాయాలో నిన్న అమెరికా, జపాన్ ప్రతినిధులు కొత్యలయాలపై జరిగిన దాడులు బాధ్యతారహిత్యమైనవనీ, విరికిపంద తనానికి నిదర్శనాలనీ శ్రీ కెనెడీ ఖండించారు.

కాంగ్రెసు సభలో రగడ

అధ్యక్షుని ఆరోపణ! కార్యదర్శి తృణీకరణ

(స్వకీయ విలేఖరి)

పరంజ్, ఫిబ్రవరి 18: సభాధ్యక్షుడు శ్రీ ఆర్. ఎం. లింగంతమ అధ్యక్షోపన్యాసములో చేసిన ఆరోపణలను పరగర కాంగ్రెసుసంఘం కార్యదర్శి శ్రీ ఎం. యాదగిరి తృణీకరించడంతో కాంగ్రెసు వారి బహిరంగసభలో కొంచెము రగడ జరిగింది.

బహిరంగసభను పట్టణ కాంగ్రెసు వారు ఏర్పాటుచేశారు. సభకు అధ్యక్షుడు వహించిన శ్రీ ఆర్. ఎం. లింగం మాట్లాడుతూ, రాష్ట్రస్థాయి కాంగ్రెసువారు ప్రదేశ్ కాంగ్రెస్, అఖిలభారత కాంగ్రెసు సంఘాలకు సక్రమమైన విజ్ఞాపన చేయలేదని, అందువల్ల అధిక సంఖ్యాకవర్గాలవారి (మెజారిటీ కమ్యూనిటీ) నుండి కాంగ్రెసు అభ్యర్థులు ఎంచుకోబడలేదని, ఈ ఎన్నికలలో ప్రజలు కాంగ్రెసును గెలిపిస్తే, వచ్చే ఎన్నికలకు అధిక సంఖ్యాకవర్గంనుండి కాంగ్రెసు అభ్యర్థిని ఎంచుకోవచ్చని ప్రదేశ్ కాంగ్రెసుపైనా, అఖిలభారత కాంగ్రెసు సంఘంపైనా పట్టిడి తెస్తామని అన్నారు.

పట్టణకాంగ్రెసు కార్యదర్శి శ్రీ ఎం. యాదగిరి వందనసమర్పణచేస్తూ సభాధ్యక్షుల ఆరోపణలను తృణీకరించి, మెజారిటీ, మైనారిటీ వర్గాలంటూ మాట్లాడటము అనవసర ప్రసంగమన్నారు. ప్రజల కోరికలకు విరుద్ధంగా పలుకుబడిలేని అభ్యర్థిని ఎంచుకున్నందుకు పి. సి. సి. కి, ఎ. ఐ. సి. సి. కి శ్రీ వనిరసవ తెల్పడమేకాకుండా పట్టణ కాంగ్రెసు ఏకగ్రీవంగా నిరాకరణ చేసిందని శ్రీ యాదగిరి చెప్పారు.

అంతకుముందు శ్రీయుతులు కొలోజి రామేశ్వరరావు నరసింహజీ, బి. మార్గా, మూర్ చేగ్ గార్లు మాట్లాడుతూ కాంగ్రెసుకే ఓటు చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

యాంటీ బయోటిక్స్

బల్గాంలో ఫ్యాక్టరీ ప్రారంభోత్సవం

భారతదేశంలో ముఖ్యమైన బ్రాడ్-స్పెక్ట్రమ్ యాంటీ - బయోటిక్స్ తయారుచేసే ప్రత్యేక యంత్రాగారం నేడిక్కడ నెలకొల్పబడింది.

ఈ కర్మాగారాన్ని లెడర్లీ లేబరేటరీస్ (ఇండియా) లిమిటెడ్ నిర్వహిస్తుంది. ఈ కంపెనీ సైనమిడ్ అంతర్జాతీయ సంస్థకు అనుబంధించి వున్నది. సైనమైడ్, అరుదు బ్రోడ్‌స్పెక్ట్రమ్ లిమిటెడ్ సంయుక్తంగా ఈ కంపెనీని క్రిందటేడాది చివరలో ఏర్పాటు చేశాయి.

నేటి మధ్యాహ్నం జరిగిన ఈవిశేష కార్యక్రమానికి బందలాది ప్రముఖులు, వారిలో పెక్కుమంది బొంబాయినుండి వచ్చినవారు హాజరయ్యారు. ఈ సభకు గుజరాత్ గవర్నర్, శ్రీ మెహిందవాజ్ జంగ్ ముఖ్య అతిథి.

సైనమైడ్ అంతర్జాతీయ సంస్థ డైరెక్టర్ జనరల్ డా॥ స్వెయిన్ ప్రసంగిస్తూ ఇటువంటి ఆధునిక యాంటీ బయోటిక్స్ భారతీయుల ఆరోగ్యసంక్షేమాభివృద్ధికి వైద్యులుచేసే కృషికిదోహదకారి కాగలదని ఆశిస్తున్నామన్నారు. 1946 నుంచి ఈ సంస్థ భారతపరిశ్రమలో భాగస్వామిగా ఉంటున్నదని వారు తెల్పారు.

లెడర్లీ లేబరేటరీస్ ప్రపంచంలోని మొదటి బ్రాడ్ స్పెక్ట్రమ్ యాంటీ బయోటిక్, అరోమైసిన్ కనిపెట్టబడింది. అందులో శాస్త్రజ్ఞులకు మార్గదర్శకులైన భారతశాస్త్రజ్ఞుడు, డా॥ సుబ్బారావుకు డా॥ స్వెయిన్ తోడ్పాటు అర్పించారు. డా॥ సుబ్బారావు లెడర్లీ పరిశోధనాశాఖ డైరెక్టరుగా 1940 నుండి 1948 వరకు పనిచేశారు.

ఇందుర్తిలో కమ్యూనిస్టు దౌర్జన్యాలు

ముగ్గురు కాంగ్రెసువాదులకు గాయాలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 18: ఇందుర్తి నియోజకవర్గంలో కమ్యూనిస్టులు ముగ్గురు కాంగ్రెసు వాదులపై దౌర్జన్యముజరిపి వికృతంగా అ ముగ్గురు కాంగ్రెసువారు ఆస్పత్రిలో చేర్చబడినారని ఒకరికి చేతి ఎముక విరిగిందని ప్రదేశ్ కాంగ్రెసు కార్యదర్శి శ్రీ వి. వి. రాజు చెప్పారు.

ఇందుర్తి ప్రత్యేక నియోజకవర్గములో మరోచోట కూడా కాంగ్రెసు అభ్యర్థి కమ్యూనిస్టులు కిలబడేందుకు కొందరి పిల్లు తిరిగివచ్చి ఉంటుందని దౌర్జన్యాలకు వారికి అధికారులు సహకరించినట్లు శ్రీ రాజు చెప్పారు.

ఎవరినీ గుడ్డిగా అనుసరించవద్దు

ఓటర్లకు నెహ్రూ హెచ్చరిక

డెహ్రీ ఆన్ సోనే, ఫిబ్రవరి 16: ఏ విషయాన్నీ గుడ్డిగా ఆమోదించ వలదని ప్రధాని నెహ్రూ నేడిక్కడ జరిగిన ఒక ఎన్నికల సభలో ప్రజలకు హితవు చెప్పారు.

నేను అడిగినంత మాత్రాన మీరు గుడ్డిగా కాంగ్రెసుకు ఓటు వేయకండి. నా సలహాను గుడ్డిగా మీరు ఆమోదించే పక్షంలో మరికొందరో ఇచ్చే అప్రగ్రహాటమి లాంటి పరమ మూర్ఖపు సలహాను కూడ ఆమోదించవచ్చు. అప్రగ్రహ మాటమి గోలలలో బాలకాలం చేసే ఆవేశంలో (విమానం) ఎగురుతున్నా నాకేమీ కాలేదు. ఈ ప్రగ్రహ మాటమివల్ల బాగుపడింది కొందరు పురోహితులు మాత్రమే. యజ్ఞాలకని వారు ఎంతో సొమ్ము వృథాచేశారు. ఆ సొమ్ములు భయంతో ఇండ్లలో నేడుండి వారాయారు. ఈ మూఢనమ్మకాలు అన్నీ పోవాలి.

"నామీద మీకున్న ప్రేమ బాల్యాలవల్ల మీరు కాంగ్రెసుకు ఓటు చేయమనే నా సలహా వింటారని నాకు తెలుసు. కాని మీరు గుడ్డిగా అపని చేయనక్కరలేదు. కాంగ్రెస్ లక్ష్యాలేమిటి, ఏ పద్ధతి పురోగమిస్తున్నది, సిద్ధాంతాలు ఏమిటి అనే విషయాలు అర్థం చేసుకొని కాంగ్రెసుకు ఓటు చేయండి. కాంగ్రెస్‌ను మీరు అంగీకరిస్తే హృదయపూర్వకంగా దానిని మీరు బలపరచాలి" అని శ్రీ నెహ్రూ అన్నారు.

సోన్ నదీతటిపైగల ఇసుక మైదానాలపైజరిగిన ఈ బహిరంగసభలో 4 లక్షల మంది ప్రజల సుదేశించి ప్రసంగిస్తూ ప్రధానమంత్రి శతాబ్దాల తరబడి బ్రిటిష్ సామ్రాజ్య వాదులు, రాజాలు జాగీర్దారులు మున్నగు వారి వలన అణచివేయబడిన ప్రజలు దారిద్ర్యంలో మగ్గుతున్నారనీ దారిద్ర్య నిర్మూలనకు సోషలిస్టు సిద్ధాంతాలపై ఆధారపడిన ప్రణాళికలే మార్గమనీ అన్నారు.

బీహార్ లో పాతుకుపోయిన పలు లత్వాన్ని ప్రధాని నిరసించారు.

సభానంతరం ప్రధానమంత్రి అసలు నోర్డుపడ్డకు బళ్ళటానికి ఒక మైలు దూరం ఇసుకలో లీలలో బళ్ళపని వచ్చింది. ప్రజానందోళాలు ఈ మైలు దూరమూ ప్రధానిని ఉత్సాహపరిచాలతో అనుసరించి పిడ్కిలు ఇచ్చాయి. ఒకచోట లీలుకారు ఇసుకలో కూరుకొనిపోగా చుట్టూ ఉన్న ప్రజలు కారును ఆటబొమ్మలాగా చేతులతో అలాగా [illegible] పాట్నా, చప్రా, గయ, డెహ్రీలలో జరిగిన సాధారణ బహిరంగ సభలలో 8 లక్షలమంది ప్రజలకు కాంగ్రెస్ సందేశం వినిపించారు.

గయనుండి విమానంలో బయలుదేరిన శ్రీ నెహ్రూ విమానం బుద్ధగయ ప్రాంతానికి రాగానే పైమీదికునిప్రక్కన కూర్చొని బుద్ధునికి జ్ఞానోదయ మైన ప్రదేశాన్ని పైనుండి తిలకించారు.

హామ్ వెల్డ్ విమాన పతనం

రొడీషియా ప్రభుత్వంపై ఆఫ్రికన్ ఆరోపణ

అండోలా, ఫిబ్రవరి 15: హామ్మార్షల్ విమానపతనం గురించి సమితి దర్యాప్తు సంఘం ఎదుట ఒక ఆఫ్రికన్ సాక్ష్యమిస్తూ "నిన్నుకూడా అలాగే చంపుతారేమోనన్న భయంతో నేను రొడీషియా ప్రభుత్వం దగ్గర్నుంచి ఏమీ చెప్పలేదు" అని తెలిపాడు. ఇతనిని పేరు కలెంబా. రొడీషియా ప్రభుత్వంపై ఇతను నిందమోపాడు. ఇతనూ, మరో ఆఫ్రికన్ డెప్యూటీ కంటెరా ఇలా చెప్పారు:

"అండోలా విమానాశ్రయంవద్దగల దీపాలు సెప్టెంబరు 17 రాత్రి ఒక పెద్దవిమానం దిగబోయేముందు ఆరిపోయాయి. అది విమానాశ్రయాన్ని రెండుపార్శ్వాలు చుట్టివచ్చింది. వెనక రెండు జెట్టులూడా ఎగిరిపడ్డాయి. అప్పుడు మంటలుగా ఏదో కాంతి కనుపించింది."

లూధియానాలో అగుపించని అభ్యర్థి

అగుపించని అభ్యర్థి

లూధియానా, ఫిబ్రవరి 16: లూధియానా ఉత్తర నియోజకవర్గంనుంచి పోటీ చేస్తున్న స్వతంత్రుడు శ్రీ బాబూ బదనసింగ్ అనే అభ్యర్థి అజాడా తెలియడంలేదనే ఫిర్యాదుపై ఒక ప్రత్యేక అధికారి ఆయనను అన్వేషిస్తున్నట్టు నగర డిప్యూటీ కమిషనర్ ప్రకటించారు.

అకాలీదళం ప్రధాన కార్యాలయం నుంచి వారు అభ్యర్థులు నిలిచిన రంగద్వారా యీ అభ్యర్థి ఆచూకీ ఇతరులని విజ్ఞప్తి జరిపి తిరిగివచ్చే ప్రకటన జరిగింది. ఈ బాబూ బదనసింగ్ ఫిబ్రవరి 6 నుంచి కనబడ్డం లేదు. ఆయనను అంబాలాకి పారిపోతున్నట్టు పోలీసులు దిర్యాప్తు జరపవలసివస్తున్నది.

నిన్న వారాంతం కాలం అకాలీదళం ప్రధాన కార్యాలయం వారు యీ సమయాలు ప్రచారచేయడం అభ్యర్థులు ప్రతినిధులు సమావేశం కావాలని ప్రకటించారు. ప్రతిపక్షాలన్నీ నుండి వారం రాత్రి ఈ సందర్భంలో ప్రదర్శనలు చేశాయట.

మిక్కీ మౌసూ మిత్రులూ ★ వాల్ట్ డిస్నీ



హరిజనుడు ముఖ్యమంత్రేమన్న ఈర్ష్యే పోటీకి ముఖ్యకారణం

స్వతంత్ర అభ్యర్థినితోలుబొమ్మచేసి కొందరు నాటకమాడుతున్నట్లు సంజీవయ్య విమర్శ

ధర్మబుద్ధితో ఓటుచేయాలని ప్రజలకు విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రత్యేక ప్రతినిధి) కర్నూలు, ఫిబ్రవరి 18 :

"కోడుమూరులో జరుగుతున్నది కేవలం ఎన్నికలపోటీమాత్రమే కాదు. ఇది కురు-పాండవయుద్ధం. ఇప్పుడు శ్రీ సంజీవయ్య నిమిత్తమాత్రుడు. ఐతే సంజీవయ్యవెనుక 70 సంవత్సరాల కాంగ్రెసు చరిత్ర, గాంధీ, నెహ్రూబలం వుంది. కనుకనే ఈ యుద్ధంలో స్వతంత్రుడు వట్టి కర్ణుడు. ఆకర్ణులు పదివేవుర్లైన వత్తురు చత్తురు అని చెపుతున్నాను" అని ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య గత రాత్రి 12 గంటలకు కోడుమూరులో జరిగిన బ్రహ్మాండమైన బహిరంగసభలో ఉపన్యసిస్తూ చెప్పారు.

ఎన్నికల ప్రచారాన్ని ముగింపు శేషంగా జరిగిన ఈ ఆఖరుసభలో శ్రీ సంజీవయ్య ఇల్లాఅన్నారు: "ప్రజాబెల్లువ విజృంభించింది. ఎగురేతి ఈ దేవాలయంలో కలుస్తారు. అంతిమ విజయము ముమ్మాటికి కాంగ్రెసుదే. సంజీవయ్యకు పోటీఎవరు? ఒక పార్టీ కాదు. ఒక వ్యక్తి. అవ్యక్తి ఒకరు ఆడిస్తున్న తోలుబొమ్మ. తోలుబొమ్మను ఆడించేవారికి కూడా స్వాతంత్ర్యములేదు. ఆ బొమ్మ చెమక మరొక కీలుబొమ్మ వుంది. ఆ బొమ్మల సంగతి అందరికీ తెలుసు. హరిజనుడు ముంత్రికావడమా? అంగులోనూ ముఖ్యమంత్రికావడమా? అని ఆటూ ఇటూ ద్వేషంతో, అసూయతో పోటీ పెట్టారు. అన్ని జిల్లాల్లోనుసంజీవయ్యకు కీడు అనడము విన లేక ఇల్లాచేశారు. ఈ సంగతిని తెలియనివా రెవరున్నారు? ఇంగులో సంజీవయ్యగారు ప్రధానము కాదు. కాంగ్రెసు, నెహ్రూవిజయమే ప్రధానం. ధర్మం, నీతి నిజాయితీ ముఖ్యం. ధర్మం మూలాలువుంది. ధర్మబుద్ధితో గతిముల్లో మీరు ఓటుచేశారు. కనుకనే నేను పిద్దవాడిని అగ్యాను. ఇప్పుడుకూడా ధర్మబుద్ధితో ఓటు చేయండి"

ఈ సభకు జిల్లాకాంగ్రెసు అధ్యక్షులు శ్రీనివర్తి వెంకటసుబ్బయ్య అధ్యక్షత వహించారు. శ్రీ పి. రత్నారెడ్డి శ్రీ మాచాని సోమప్ప ప్రసంగించారు.

ఈ పెద్దలతో కలిసి ముఖ్యమంత్రి నిన్న నేడు మొత్తము 20 గ్రామాలను సందర్శించారు. కాంగ్రెసుకు అఖండ విజయముచేకూర్చగలమని ప్రతిగ్రామంలోను వాగ్దానాలు జరిగాయి. మొత్తము మీద కోడుమూరు నియోజకవర్గములోని పీర్లదొడ్డి గ్రామాలలో బ్రహ్మాండమైన సంకీర్తనలతో ఆవేశపూరితమైన శ్రీ సంజీవయ్య విజయంతో తమరాజ్యస్థాపన కలలుగనే శ్రీ పరుసు వ్యక్తమవుతున్నది. కాంగ్రెసు తమదే నే నమ్మకము చూపుకున్నారు. నియోజకవర్గంలోని 71 పోలింగ్ కేంద్రాలలో దాదాపు 50 చోట్ల నూటికి 75 వంతులకు పైగా కాంగ్రెసుకు ఓటుచేయాలన్న నిశ్చయం కనిపిస్తున్నది. శ్రీ సంజీవయ్య, శ్రీ సోమప్ప, శ్రీ లక్ష్మీరెడ్డి, శ్రీ నిపర్తి వెంకట సుబ్బయ్య ప్రభృతుల చివరి రోజు పర్యటన నియోజకవర్గములోని వాతావరణములో అపూర్వమైన మార్పును తెచ్చింది.

కోడుమూరుసభకు అధ్యక్షత వహించిన శ్రీ నివర్తి వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ కోడుమూరు కురుక్షేత్రముగా మారిందన్నారు. అఖిలభారత దృష్టి కోడుమూరుమీద వుందన్నారు. బీదవర్గాలకు ఆశాజ్యోతిగా, అన్నివర్గాలకు ధర్మజ్యోతిగా నిలిచిన శ్రీ సంజీవయ్యను దెబ్బతీయాలనే కుట్ర ఈ పోటీకి కారణమన్నారు. అన్నిసంగతులు తెలిసి వున్న ఓటర్లు ధర్మమునకు విజయం కలిగించాలని చెప్పారు.

శ్రీ పి. లక్ష్మీరెడ్డి మాట్లాడుతూ పేదవర్గాలకు ఆశలకు ఊపిరులకు ప్రతిబింబము శ్రీ సంజీవయ్య ఆయనతో పోటీ పేరుపు పర్వతంతో ఢీకొనడము. ఈ ఎన్నికల అనంతరం ముఖ్యమంత్రి పదవికికూడా పోటీచేసి తీరుతానని ఆయనచేసిన ప్రకటనయే ఈ పోటీకి కారణమని ఆరోపించారు. మంచివాడిని పడగొట్టాలనే బుద్ధి ఎవరికైనా తగునా? ఎవరైనా మారిపోగా? అని ప్రశ్నించారు. గాంధీజీ కోర్కె అదేనా? హరిజనుని పెద్దచేయడంఅంటే ఇదేనా? అని అడిగారు.

శ్రీ మాచాని సోమప్పమాట్లాడుతూ గాంధీజీ వారసులమని ప్రపంచములో తలఎత్తుకొని తిరగాలంటే శ్రీ సంజీవయ్యను గెల్పించుకోవడము అందరి బాధ్యతగా వుందన్నారు. ఈ పోటీలో గాంధీజీ బోధనలు కాంగ్రెసు సిద్ధాంతములు పోటీకి నిలుస్తున్నాయని అన్నారు.

కాలిబాటవర్తకులకు అనుమతి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఫిబ్రవరి 16 : నగరంలో సిక్స్ ఫీట్ మెంట్ మీద కాలిబాటలమీద వ్యాపారం చేసుకుంటున్నవారు ఆయా ప్రదేశాలను వెంటనే వదలిపోవాలని నగరక మిషనర్ చేసిన ఉత్తర్వును ఉపసంహరించుకున్నారు. కాలిబాట వర్తకులసంఘం ఇటీవల కమిషనర్‌ను కలుసుకుని కాలిబాటల మీద కాణాలను తీసివేయగలనే వుత్తర్వు మూలంగా 10 వేలమంది వర్తకులు దెబ్బ తింటారని తెలియజేశారు.

టేబుల్ సొరుగులో బ్యాలెట్ కాగితం పడేసిన ఘనుడు !

మధుర, ఫిబ్రవరి 17 : విరుదు నగర్‌లో ఒక ఓటరు తన ఓటును వేయడంలో ఒక క్రొత్తపద్ధతి కనిపెట్టాడు. బ్యాలెట్ కాగితాన్ని మడతపెట్టాక టేబుల్ వద్దకు తీసుకొచ్చాడు. అందరితో పాటు పెట్టెలో వేస్తే తన ఘనత ఏమున్నది! అని భావించుకున్నాడు గాబోలు! టేబుల్ మీద హాయిగా అతి సన్నని చిల్లి కనుపించింది అందులో చిటుక్కున దూర్చివేశాడు ఆ కాగితాన్ని. అది సరాసరి లోపల సొరుగులో పడింది.

ఇదిచూసి తెల్లబోయిన అధికారి హడావిడిగా సొరుగు తాళంవేసి తెప్పించి ఆ ఓటరు చేతినే తీయించి ఆ వోటు పెట్టెలో వేయించాడు.

ఇది శ్రీ కామరాజ్ నాడార్ నియోజకవర్గంలో చేరినది.

రామాయంపేట ఉపఎన్నిక

7 గురి ఉపసంహరణ : ముక్కోణపుపోటీ : మార్చి 11 న పోలింగ్

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, ఫిబ్రవరి 18 : రామాయంపేట నియోజకవర్గంలో ఫిబ్రవరి 12 న నామినేషన్లు దాఖలుచేసిన 10 మంది అభ్యర్థులలో ఏడుగురు తమ అభ్యర్థిత్వాలను ఉపసంహరించు కొనడంతో ముగ్గురు మధ్య పోటీ జరుగుతుంది. పోలింగు మార్చి 11 న తేదీన జరుగుతుంది.

రిపబ్లిక్ డినోత్సవంనాడు కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ నరసింహారెడ్డి జీపు ప్రమాదంలో మరణించిన కారణంగా ఈ నియోజకవర్గంలో పోలింగ్ ఆపుచేసి, తిరిగి నామినేషన్లను కోరారు. శ్రీ రెడ్డిగారి భార్య శ్రీమతి రెడ్డిగారి రత్నమ్మ కాంగ్రెసు అభ్యర్థినిగా పోటీ చేస్తున్నారు. కాంగ్రెసు తిరుగుబాటు దారులలో ఒకరయిన శ్రీ పి. సత్యనారాయణ, స్వతంత్రపార్టీ అభ్యర్థి శ్రీ నరసింహారెడ్డికూడా పోటీ చేస్తున్నారు.

ఈ క్రింది అభ్యర్థులు పోటీనుంచి విరమించుకున్నారు: శ్రీయుతులు భూమాజి, పి. హెచ్. గోపాలరెడ్డి, బోనాల రాజిరెడ్డి, బూరుగుపల్లి బాలరెడ్డి, కొండాపురం నారాయణ, లింగంపేట- పోచలింగం, కె. కిషన్ (కమ్యూనిస్టు.)

హైదరాబాదు, ఫిబ్రవరి 17 : గుడి [illegible] నిర్వహిస్తున్న పేదలప్రస్తు కార్యక్రమ [illegible] శ్రీ కంది శ్రీ జాతీయ కాంగ్రెస్ యూనియన్ కాంగ్రెస్ రాష్ట్ర శాఖ అధ్యక్షులు శ్రీ బి. వెంకటస్వామి అధ్యక్షతన సమావేశమయి, ఎన్నికలలో 75 వేలమంది గుడిసెల నివాసులు కాంగ్రెసుకే వోటు వేయాలని తీర్మానించారు. పేదలజీవన స్థితిగతులను మెరుగు పరచడానికి కాంగ్రెసువారితో కృషి చేస్తున్నదని, వివిధ నియోజకవర్గాలలో కాంగ్రెసు ప్రచారం విరివిగా జరపాలని తీర్మానంలో వివరించారు.

ఆంధ్రప్రదేశ్‌కు రెండు లక్షల కదుళ్లు మంజూరు

మంత్రి శ్రీ కె. సి. రెడ్డి ప్రకటన

బెంగుళూరు, ఫిబ్రవరి 18 : తృతీయ ప్రణాళికా కాలంలో వివిధ రాష్ట్రాలలో 80 లక్షల కదుళ్లకు లైసెన్సులను కేంద్ర ప్రభుత్వమువారు జారీచేయనున్నారు.

నేడు పత్రికా ప్రతినిధులకు ఈ విషయాన్ని వెల్లడిస్తూ ఇందులో 20 లక్షల కదుళ్లు మెదటిరెండు సంవత్సరాలలో ఇస్తారని వాణిజ్య పరిశ్రమల మంత్రి శ్రీ కె. సి. రెడ్డి చెప్పారు.

"వస్త్రాల అవసరపు వుత్పత్తి 580 కోట్లు గజాలు వుంటుంది.

"మైసూరుకు ఒక లక్ష కదుళ్లు ఆంధ్రప్రదేశ్‌కు రెండులక్షలు; కేరళకు లక్ష కదుళ్లు ఇవ్వబడుతుంది"నట్లు రాష్ట్రాల వారీ వివరాలు ఇస్తూ శ్రీ కె. సి. రెడ్డి చెప్పారు.

ఎగుమతుల విషయంలో వ్యాపార రంగములో రెండు ఫ్యాక్టరీలు ఏర్పడనున్నవి. మైసూర్‌లో ఒకటి, మధ్యప్రదేశ్‌లో ఒకటి ఏర్పడులాయని వ్యాపార రంగస్థులకు ఇస్తున్న ప్రాధాన్యతనుగూర్చి మాట్లాడుతూ తెలియజేశారు.

న్యూస్ ప్రింటు కటకట తృతీయ ప్రణాళికాంతమునకు తగ్గవలదని వాలుకు పెద్దవాలుకు చిన్న ఫాక్టరీలు ఏర్పడనున్నాయని శ్రీ రెడ్డి చెప్పారు.

పదిహేను సంవత్సరాలలో భారతదేశము పరిశ్రమల అభివృద్ధికి కావలసిన యంత్రాల వుత్పత్తిలో స్వయం సమృద్ధము కాగలదనీ, తృతీయ ప్రణాళికాంతమునకు సంవత్సరానికి పదిలక్షల టన్నుల ఉక్కు కర్మాగారం స్థాపనకు కావలసిన యంత్రాలు సరఫరా అవుతాయని కేంద్రమంత్రి చెప్పారు.

ముడిఫిలిం ప్రాజక్టు నీలగిరిలో, కలరుఫిలిం ప్రాజక్టు మాండ్యాలో ఏర్పడవచ్చని చెప్పారు.

భారీ విద్యుత్ పరికరాల కర్మాగారాలతో హైదరాబాదు, ఉత్తరప్రదేశ్; ఎగుమతుల కర్మాగారంతో అస్సాం, తూర్పు ఉత్తరప్రదేశ్; సున్నితి పరికరాల కర్మాగారాలతో కరళి రాజస్థాన్, యంత్రి పరికరాల ఫాక్టరీతో పంజాబ్ త్వరలో పెడ పారిశ్రామిక కేంద్రాలుగా మారగలవని కేంద్రమంత్రి ఆశించారు.

హైదరాబాద్ పరిసరాలలో పోలింగ్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 18 :— హైదరాబాద్ సికింద్రాబాద్ నియోజకవర్గాలలో 25 వ తేదీన పోలింగ్ జరుగుతుంది. కొంతమంది రాష్ట్ర ప్రభుత్వము కేంద్ర ప్రభుత్వముక్రింద ఉద్యోగులు నగరములో పనిచేస్తున్నా మేడ్చల్, హైదరాబాద్ (తూర్పు) చేవెళ్లి శాసనసభ నియోజకవర్గాలలో ఓటర్లుగా వుంటున్నారు. కేడేవర్గ నియోజకవర్గములో 19 వ తేదీన హైదరాబాద్ (తూర్పు), చేవెళ్ల నియోజకవర్గాలలో పోలింగ్ 21 న జరుగుతుంది. కనుక ఓటు చేయుటకు వీలుగా ప్రభుత్వ ఉద్యోగులకు ఆయా పోలింగ్ రోజులలో మధ్యాహ్నం 2 గంటలకు ఆఫీసుకు వచ్చుటకు అనుమతి ఇవ్వాలని ప్రభుత్వము వివిధ శాఖాధిపతులకు సూచించారు. ఇల్లాగే తమ ఉద్యోగులకు కూడా అనుమతి ఇవ్వవలసిందిగా కేంద్రప్రభుత్వ కార్యాలయాలను కోరారు.

శాంతియుతంగానే దురాక్రమణ ఖాళీ

ప్రస్తుతం చైనాపై యుద్ధం తలపెట్టడం లేదని రక్షణమంత్రి మీనన్ స్పష్టీకరణ

బెంగుళూరు, ఫిబ్రవరి 17 :

"చైనా భారతదేశంపై దురాక్రమణచేసి, ప్రగతి నిరోధాన్నేగాక, ఆసియా ఐక్యతకే ద్రోహం చేసింది. పాకిస్తాను రాజ్యవిస్తరణ వ్యామోహంతో దురాక్రమణకు పూనుకుంది. కాని భారతదేశం యుద్ధం ద్వారా దురాక్రమణలను ఎదుర్కొని ఖాళీచేయించదు. నిజానికి యుద్ధచర్య న్యాయసమ్మతమూ, నీతిదాయకమూ కావచ్చునుగానీ మనం శాంతియుతమార్గాల సానుకూలతకై సర్వశక్తులూ ప్రయత్నం చేస్తాము" అని శ్రీ మీనన్ నేడిక్కడొక ఎన్నికల సభలో స్పష్టంగా చెప్పారు.

"భారతవిదేశాంగ విధానం నుమ్మాగు పార్లమెంటు చర్చించింది. ఆమోదించింది. ఐనా ఆ విధానాన్ని విమర్శించారు. ప్రపంచ శాంతికి భంగకరమైన చర్యలు చేయడమేగాక పార్లమెంటు నిర్ణయాలను కూడా ధిక్కరిస్తున్నారన్నమాట" అని విదేశాంగ విధానాలను విమర్శించే వారిని ఖండించారు.

ఆయన తన ఉపన్యాసంలో భారతవిదేశాంగ విధానాన్ని బలపరిచారు. హిందూ దేశానికి స్వరాజ్యం వచ్చేసరికి ప్రపంచమంతా రెండు పరస్పర విరుద్ధ కూటములుగా చీలివున్నదని, ఆతరుణంలో తటస్థ విధాన మవలంబించిన భారత ప్రధాని అంతకంటే మంచి మార్గం లేదని; అందుకుమారుగా ఏదో ఒక వర్గంలో చేరిపోయినట్లైతే దేశ శాంతి భద్రతలు సొంత చేతులనుంచి జారిపోయేవని ఆయన విశదపరిచారు.

పాకిస్తాన్ దురాక్రమణ, దురాగతాల విషయంలోని రాజ్య విస్తరణకాంక్షను, హింసాత్మక, నైజాన్ని అది చేసిన కుట్రలను, భూసేకరణ పేర్కొని, తలచుకుంటే భారతదేశం పాకిస్తాన్ వెనక్కు నెట్టేయ గలదుగాని, సమితి శక్తి సామర్థ్యాలపై విశ్వాస ముంచి భారతదేశం అక్కడకు వెళ్లందనీ, నాగరిక దేశాలు యీ దుష్ట చర్యను ఎప్పటికైనా ఖండించక మానుతాయా? అనే ఆశతో వేచివున్నదని ఆయన చెప్పారు.

గోవాను ప్రస్తావించి నప్పుడాయన బ్రిటన్ వైఖరినికి విమర్శించారు. గోవాపై చర్య రక్త పాత రహితమైనది. కాని బ్రిటిషువారు మాత్రం దురాక్రమణ అన్నారు. "ఆ సలు వీళ్ళెవరు? మనకు దురాక్రమణగురించి నొప్పడానికి, బహుశా దాని గురించి వాళ్లే బాగా ఎరుగుదురు గనుక చెపుతున్నారేమో. మరి పాకిస్తాన్ దురాక్రమణను సమితికూడా కనుగొన్నప్పుడు యీ బ్రిటిషువారేమయ్యారు? దానిని ఖండించారా? అందుకు కారణం ఎన్నో వందలాది సంవత్సరాలుగా పాతుకుపోయిన యూరోపియన శక్తి తామనుకున్నట్లు అనేక కష్టనష్టాలతో గాక సులువుగా పెరికి వేయబడిందనన్న బాధవారిది" అన్నారు ఆయన. గోవాలో భారతసేనలు హింసాత్మకచర్యలు చేశాయన్న కూటమి అసంబద్ధమన్నారు. అర్థం లేనిదన్నారు శ్రీ మీనన్.

శాంతి, యుద్ధంఅనే రెండుసమస్యల ధించిన అంశాలు మాత్రమే వెల్లడు ఇతర అంశాలన్నీ సరి అయినవే.

సక్రమంగా దర్యాప్తు జరపకుండా గ్రామోద్యోగు లెవరనీ శిక్షించరాదని గ్రామోద్యోగ సంఘంచేసిన సూచనతో ప్రభుత్వం ఏకీభవిస్తోంది. ఈ రీత్యా కలెక్టర్లకు ఆదేశాలిస్తారు.

ఇప్పుడు అమలులోవున్న చట్టాలను, నిబంధనలను సవరించే విషయమయి ప్రభుత్వం ఆలోచిస్తోంది. త్వరలోనే ఉత్తర్వులు జారీచేస్తారు.

ముమ్మందు గ్రామ పరిపాలనలో గ్రామోద్యోగులు పూర్తిగా ప్రభుత్వోద్యోగులుగానే వుంటారా లేక కొంతకాలాన్ని ఇతర కార్యక్రమాలకు వినియోగించవచ్చునా అనే సమస్య ప్రభుత్వము యోచిస్తోంది. ఈరీత్యా గ్రామోద్యోగులను కూడా సంప్రదిస్తారు.

సహాయ నిరాకరణోద్యమంలో పాల్గొన్న గ్రామోద్యోగులు పనిలో ఉన్నట్లే భావించాలనే అభ్యర్థనను ప్రభుత్వం పరిశీలిస్తోంది. సమ్మెలో పాల్గొన్నందుకు వారిపై చర్య తీసుకోవద్దనే స్థానిక అధికారులకు తెలియజేస్తారు.

కోలార్, ఫిబ్రవరి 18 : దేశంలో ఇజ్రేల్ పక్షపు గూఢచారి ముఠా పని చేస్తున్నదని తెలుసుకున్నతరువాత ఐక్య అరబ్ రిపబ్లిక్ 13 మందిని అరెస్టు చేసింది. వీరిలో చాలామంది గ్రీకు దేశస్థులని గతరాత్రి యిక్కడ అధికార ప్రకటన చెలువడింది.

గ్రామోద్యోగి వ్యవస్థ

ప్రభుత్వం హామీలు

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, ఫిబ్రవరి 18 :— మున్ముందు గ్రామోద్యోగ వ్యవస్థ పునర్నిర్మాణము, పునర్వ్యవస్థీకరణముల గురించి నిర్ణయాలు చేసేముందు ఆంధ్రప్రదేశ్ గ్రామోద్యోగ సంఘాన్ని సంప్రదిస్తామని రాష్ట్రప్రభుత్వంహామీ ఇచ్చింది. అయితే మొత్తం గ్రామోద్యోగ వ్యవస్థకు సంబంధించిన విషయాలలో తప్ప తదితర వ్యక్తిగత వ్యవహారాలలో సంప్రదించడం వుండదని స్పష్టీకరించింది.

గత రాత్రి విడుదలచేసిన పత్రికా ప్రకటనలో గ్రామోద్యోగుల కోర్కెల ననుసరించి చేసిన నిర్ణయాలు ప్రభుత్వం తెలియజేసింది. ప్రభుత్వ హామీలను పురస్కరించుకొని గ్రామోద్యోగులు తమ సమ్మెను విరమించారన్న విషయం అందరికీ విదితమే.

గ్రామోద్యోగుల సంఘంవారు సమర్పించిన మెమొరాండంలో పేర్కొన్న 12 కోర్కెలు ప్రభుత్వం పరిశీలించిందని, వాటికి సంబంధించిన ఈ క్రింది ఉత్తరువులు జారీచేస్తున్నదని ప్రకటనలో తెలియజేశారు.

గ్రామోద్యోగ వ్యవస్థ పునర్వ్యవస్థీకరణ, రీ గ్రూపింగు మొదలయిన విషయాలను గురించి ప్రభుత్వం ఇంకా నిర్ణయానికి రాలేదు. అసలు ఆ విషయాన్ని పరిశీలించనయినా లేదు.

భద్రాచలం తాలూకాలోని పాటేళ్లకు రెగ్యులర్ జీతాలు యివ్వడాన్ని గురించి ప్రభుత్వం పరిశీలన జరుపుతోంది. ఈ రీత్యా త్వరలోనే ఒక నిర్ణయం తీసుకోగలదు.

ఎస్టేట్లను స్వాధీనం చేసుకున్న తేదీ నుంచి ఆయా ఎస్టేటు ప్రాంతాలలోని గ్రామోద్యోగులకు గౌరవారీ జీతాలు చెల్లించడానికి ప్రభుత్వం అంగీకరిస్తోంది. మునుపు చెల్లించలసినవాటి గురించి ప్రత్యేకంగా పరిశీలిస్తారు.

వంశపారంపర్యపు హక్కునుసరించి గ్రామోద్యోగులను నియమించడం రాజ్యాంగ విరుద్ధమని సుప్రీంకోర్టు తీర్పు చెప్పింది. తీర్పు వచ్చిన తర్వాతి అటువంటి నియామకాలేవయినా జరిగితే వాటిని కోర్టులో సవాలు చేయవచ్చు. ఒక మైనర్ తన తండ్రి లేక సంరక్షకుని స్థానంలో గ్రామోద్యోగిగా నియమింపబడడానికి రిజిస్టరయిన లేదీ ఈ విషయంలో లెక్కలోకి రాదు. గ్రామోద్యోగిగా నియమింపబడినలేదీని లెక్కలోకి తీసుకుంటారు. మైనర్ను రిజిస్టరు చేసినతి మాత్రాన గ్రామోద్యోగిగా నియమించడానికి రాజ్యాంగంలోని 14, 16 సూత్రాల ప్రకారం వీలులేదు. పేరురిజిస్టరుచేసిన మైనరును వయస్సు వచ్చినతర్వాత గ్రామోద్యోగిగా నియమించడానికి వీలులేదు. ఏతద్యోగ్యతలను ననుసరించి నియమించడానికి అవకాశం లేకపోలేదు.

2(—1—1960 తరువాత గ్రామోద్యోగులుగా నియమింపబడినవారు తాత్కాలికోద్యోగులేనని, వారిని ఎప్పుడో ఒకప్పుడు తీసివేస్తారని, అందుకు సుప్రీంకోర్టు తీర్పుమాత్రమే కారణమని పలువురు గ్రామోద్యోగులు భయపడుతున్నారు. వారపత్రిక్పు హక్కు ననుసరించి నియమించబడినా ఇప్పుడు గ్రామోద్యోగులుగా వున్నవారిని తీసివేయడం జరుగదు. రాజ్యాంగం ప్రారంభమయిన తరువాతనే వారిని నియమించడం జరిగింది.

మద్రాసు (1895) మూడవచట్టం చెల్లదని గ్రామోద్యోగ సంఘం నేలబుచ్చిన అభిప్రాయం సరికాదు. ఆ చట్టములో వారపత్రిక్పు హక్కుకు సంబంధించిన అంశాలు మాత్రమే చెల్లవు ఇతర అంశాలన్నీ సరి అయినవే.

సక్రమంగా దర్యాప్తు జరపకుండా గ్రామోద్యోగు లెవరనీ శిక్షించరాదని గ్రామోద్యోగ సంఘంచేసిన సూచనతో ప్రభుత్వం ఏకీభవిస్తోంది. ఈ రీత్యా కలెక్టర్లకు ఆదేశాలిస్తారు.

ఇప్పుడు అమలులోవున్న చట్టాలను, నిబంధనలను సవరించే విషయమయి ప్రభుత్వం ఆలోచిస్తోంది. త్వరలోనే ఉత్తర్వులు జారీచేస్తారు.

ముమ్మందు గ్రామ పరిపాలనలో గ్రామోద్యోగులు పూర్తిగా ప్రభుత్వోద్యోగులుగానే వుంటారా లేక కొంతకాలాన్ని ఇతర కార్యక్రమాలకు వినియోగించవచ్చునా అనే సమస్య ప్రభుత్వము యోచిస్తోంది. ఈరీత్యా గ్రామోద్యోగులను కూడా సంప్రదిస్తారు.

సహాయ నిరాకరణోద్యమంలో పాల్గొన్న గ్రామోద్యోగులు పనిలో ఉన్నట్లే భావించాలనే అభ్యర్థనను ప్రభుత్వం పరిశీలిస్తోంది. సమ్మెలో పాల్గొన్నందుకు వారిపై చర్య తీసుకోవద్దనే స్థానిక అధికారులకు తెలియజేస్తారు.

దేశమంతటా 9 రాష్ట్రాల్లో 500 అసెంబ్లీ స్థానాలకు పోలింగ్

ఆంధ్రప్రదేశ్‌లో 61 లక్షలు సహా మొత్తం 3 కోట్ల 70 లక్షలమంది ప్రజలు ఓటింగులో పాల్గొనే అవకాశం

సుత్తి, కొడవలి క్రాఫింగ్‌లు

నెల్లూరు, ఫిబ్రవరి 18 : నెల్లూరులో రిక్షావాళ్లు అందరూ 'సుత్తి, కొడవలి' క్రాఫింగ్‌లతో కనిపించేసరికి జనము "ఇదేమా!" అని ఆశ్చర్యపోయారు.

తీరా యిదేమా అని తెలుసుకుంటే వాళ్లు కమ్యూనిస్టులకు ఎన్నికల ప్రచారం చేస్తున్నారని, అందులో తలమీద సుత్తి, కొడవలి కమ్యూనిస్టు గుర్తు పద్ధతిలో కనిపించేట్లు తుదరం చేయించుకోవడం ఒక కొత్త పద్ధతిగా వీరు కనిపెట్టారని తెలియవచ్చింది.

ఇట్లాగే ఇంకో వ్యక్తి కూడా తలమీద 'ఉదయ సూర్య' చిహ్నం నమూనాలో తుదరం చేయించుకున్నాడు.

ఈ ప్రచారపద్ధతి పట్టణ వాసులకు హాస్యజనకంగా వుంది. ఉల్లాసాన్ని కల్గిస్తున్నది.

(స్వ. వి.)

మధ్య తల్లిడిపోతున్న ప్రపంచదేశాలకు శాంతికాముక దేశమై సహోదరత్వదార్వాటునిచ్చి శాంతికై పురోగమింపజేయగలదని చెప్పారు. ఏతేయీ శాంతి దృక్పథంలో సాయపడేముందు భారతదేశం బలమైనది, ఐక్యతగలదీ కావాలి. ఈలక్ష్య సాధనకు కాంగ్రెస్ పూనుకున్నది. ఎన్నికలు, ప్రణాళికలు ఇవన్నీ అందుకు తోడ్పడే మార్గాలే ప్రణాళికలను పార్లమెంటు ఆమోదించింది అని ప్రగతికి మారాలు. ఇవి కేవలం ఎన్నికల కోసరమని కొందరు విమర్శిస్తున్నారు. ఇది ప్రగతినిరోధక చర్యమాత్రమే కాదు, పార్లమెంటులో వారు చేసిన నిర్ణయానికి విరుద్ధంకూడాను" అని అన్నారు శ్రీ మీనన్.

21 లోక్‌సభ స్థానాలకు నేటితో ఎన్నిక పూర్తి : నెహ్రూ నియోజకవర్గంలో పోలింగ్

బొంబాయి, ఫిబ్రవరి 18 :

దేశవ్యాప్తముగా మూడవ దఫా జరుగుతున్న సార్వత్రిక ఎన్నికలలో పోలింగ్ రేపు ముమ్మరముగా వుండబోతున్నది. రేపు 9 రాష్ట్రాలలో 500 శాసనసభ నియోజక వర్గాలనుండి దాదాపు 3 కోట్ల 70 లక్షల మంది ఓటర్లు పోలింగ్‌కు వెడతారు.

16 న పోలింగ్ కార్యక్రమం ప్రారంభమైనది మొదలు నేటి వరకు మొత్తము 21 కోట్ల ఓటర్లలో పశ్చిమ బెంగాల్, మద్రాస్, బీహార్ లనుండి 1 కోటి 60 లక్షల మంది ఓటర్లకు పోలింగ్ జరిగింది. ఆంధ్ర, అస్సాం, మధ్యప్రదేశ్, మైసూర్, ఒరిస్సా, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, కేంద్రపాలిత ప్రాంతం మణిపూర్ రేపటి నుండి కొత్తగా పోలింగ్ కార్యక్రమంలో చేరుతున్నాయి.

(ఆంధ్రలో పోలింగ్ వివరాలు నిన్ననే ప్రచురించాం.—సం.)

పశ్చిమబెంగాల్, మద్రాస్‌లలోని నియోజకవర్గాలలో కూడా పోలింగ్ జరుగుతుంది. రేపటితో 21 లోక్‌సభ నియోజకవర్గాలలో పోలింగ్ పూర్తి అవుతుంది. 161 లో కొంతవరకు జరుగుతుంది. శాసనసభ నియోజకవర్గాలు 484 లో ఎన్నిక పూర్తి అవుతుంది. 18 నియోజకవర్గాలలో కొంత పోలింగ్ జరుగుతుంది. మణిపూర్ ప్రాంతీయమండలి 11 నియోజకవర్గాలలో అసంపూర్తి పోలింగ్ జరుగుతుంది.

నెహ్రూ పోటీచేస్తున్న ఫూల్పూర్ లోక్‌సభ నియోజకవర్గంలో 19 నుంచే పోలింగ్ ప్రారంభమవుతుంది.

రాష్ట్రాలవారీగా రేపటి పోలింగ్ వివరాలు:

ఆంధ్రప్రదేశ్ 94 (42), అస్సాం 63 (12), మధ్యప్రదేశ్ 56 (25), మద్రాస్ 55 (11), మైసూర్ 64 (8), ఒరిస్సా (4), రాజస్థాన్ 1 (1), ఉత్తరప్రదేశ్ 125 (58), పశ్చిమబెంగాల్ 44 (19) మణిపూర్ 11 (2).

(బ్రాకెట్‌లోనివి పోలింగ్ జరుగుతున్న లోక్‌సభ నియోజకవర్గాల సంఖ్య.)

ఆంధ్రప్రదేశ్‌లో 300 మంది సభ్యుల శాసనసభకు 94 మందిని ఎన్నుకొనుటకు 61 లక్షల మంది ఓటర్లు పోలింగ్‌లో పాల్గొంటారు లోక్‌సభ 43 స్థానాలలో 42 స్థానాలకు అసంపూర్తిగా ఎన్నిక జరుగుతుంది.

లోక్‌సభ అభ్యర్థులలో 26 గురు కాంగ్రెసు వారితో సహా ఇప్పుడు సభ్యులుగా వున్నవారు 30 మంది వున్నారు. మిగిలిన 4 గురిలో ఇద్దరు కమ్యూనిస్టులు, ఒక స్వతంత్ర వున్నారు. చివరి ఇద్దరు 1957 లో కాంగ్రెసు టికెట్‌తో గెలిచారు. వారిలో ఒకరు శ్రీ యస్. జి. రంగా స్వతంత్రపార్టీ తరపున మరొకరు శ్రీ పులిగాసామ్యామి స్వతంత్రుడుగా లోక్‌సభకు పోటీ చేస్తున్నారు. కేంద్ర ఉపమంత్రులు శ్రీయుతులు అహమ్మద్ మొహియుద్దీన్ బి. ఎస్. మూర్తి, కె. రఘురామయ్య, కేంద్రమంత్రి డాక్టర్ జెవడాగోపాల్ రెడ్డి, లోక్‌సభ సభాపతి శ్రీ యం. అనంతశయనం అయ్యంగార్ మొదటి జట్టులో అభ్యర్థులుగా వున్నారు.

బీహార్ లో 88 అసెంబ్లీ స్థానాలకుపోలింగ్

425 మంది అభ్యర్థులపోటీ: గ్రామీణ ఓటర్లలో సమధికోత్సాహం

పాట్నా, ఫిబ్రవరి 18 : బీహారు శాసనసభలో 88 నియోజకవర్గాలకు నేడు పోలింగు ప్రారంభమయింది. 425 మంది అభ్యర్థులు పోటీచేస్తున్నారు. 48 లోక్‌సభ నియోజకవర్గాలలో కొన్ని చోట్ల కూడా నేడు పోలింగు జరిగింది. కాంగ్రెసు 88 స్థానాలకు పోటీచేస్తున్నది. స్వతంత్రపార్టీ 71 మందిని, ప్రజాసోషలిస్టుపార్టీ 57 మందిని, సోషలిస్టుపార్టీ 25 మందిని నిలబెట్టింది. జనసంఘ అభ్యర్థులు 24 గురు, కమ్యూనిస్టులు 22 మంది, ఝార్ఖండ్ 20 మంది కూడా వున్నారు. చిల్లరపార్టీలు 14, స్వతంత్రులు 97 గురు వున్నారు.

పాట్నాలో పోలింగు ప్రారంభిమయ్యేసరికి బహుకొద్దిమందే క్యూలో నించున్నారు. బస్తీ ప్రజలు బద్ధకించినా, గ్రామాలలోని జనం మాత్రం చలిగాలిని లెక్కచేయలేదు. రాణిపూరులోని 700 మందిలోను 50 మంది 7-30 లకు క్యూలో నించున్నారు.

పశ్చిమ బెంగాల్‌లో 3 వ రోజు పోలింగ్

కలకత్తా, ఫిబ్రవరి 18 : పశ్చిమ బెంగాల్‌లో ఇవాళ మూటవజట్టు 14 నియోజకవర్గాలలో పోలింగ్ జరిగింది. శాసనసభ తోపాటు ఈ నియోజకవర్గాలతో కూడిన లోక్‌సభ నియోజకవర్గాలకు కూడా పోలింగ



హైదరాబాదు హిందీ ప్రేమీమండలివారు గత మాసం జరిపిన హిందీ యోగ్యతాపత్ర వితరణోత్సవ సందర్భంలో తీసిన చిత్రం. ఉస్మానియా విశ్వవిద్యాలయం హిందీ విభాగాధ్యక్షులు డా. రాంనిరంజన్‌పాండే, హైదరాబాదు మేయర్ శ్రీ రామమూర్తి నాయుడు, దక్షిణభారత హిందీప్రచారసభ ఆంధ్రశాఖ కార్యదర్శి శ్రీ చిట్టూరి లక్ష్మీనారాయణశర్మగారలు మధ్య ఆసీనులై ఉన్నారు.

"అక్బర్, అశోక చక్రవర్తులవలె శ్రీ నెహ్రూ పరిపాలనాదక్షులు"

శ్రీరంగా, రాజాజీగార్ల మాటలు వింపే ముందురు పోలేమని నెల్లూరులో శ్రీ అల్లూరి హెచ్చరిక

(ఆంధ్రపత్రిక విలేఖరి) నెల్లూరు, ఫిబ్రవరి 17:

అశోకుని, అక్బరుయొక్క భారత సామ్రాజ్యములతరువాత అంతటి పాలనాపటిష్ఠతను శ్రీ నెహ్రూ నాయకత్వం క్రింద కాంగ్రెసు 'భారత ప్రభుత్వము' ప్రపంచమునకు చూపగలిగినదని పబ్లిక్ వర్క్స్‌మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజు నిన్న ఇక్కడ చెప్పారు.

ప్రతిపక్షాల దౌర్జన్యముకాని, వారు కాంగ్రెసుపై వేయు అభాండములు గాని వాతావరణము నేమీ మార్చజాలవంటూ, నేరాలోపణ అశోకుల బలహీనతను చూపుతుందని ఆత్మవిశ్వాసము గలవారు దౌర్జన్యమునకు దిగరని శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు అన్నారు. ప్రజల సానుభూతి కాంగ్రెసుకు ఎప్పటి లాగే వున్నదన్నారు.

వివిధ జిల్లాలలో పర్యటన ముగించుకొని స్వగ్రామానికి పోతూ శ్రీ అల్లూరి, శ్రీ నార్ల వెంకటేశ్వరరావుతో కలిసి గత పాయంత్రం ఇక్కడకు వచ్చారు. సభకు శ్రీ నార్ల వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు.

శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు మాట్లాడుతూ యిలా చెప్పారు. "కాంగ్రెసు జీవనికి స్వాతంత్ర్యం సాధించిన పద్ధతి యితర పలప్రదేశాలకు మార్గదర్శకమైనది. స్వరాజ్యము సాధించిన తరువాత మనము సాధించిన మహా తరమైన అభివృద్ధిని విదేశీయులు ప్రశంసించారు. కృష్చేవ్, బుల్గానిన్ మనదేశానికివచ్చి, మనదేశము యొక్క పరిపక్వ సుఖాభివృద్ధిని గాంచి [illegible] భారతి అవప [illegible] పంథాను [illegible] చుకున్నారు. ఆ పంథాను అనుసరించడంవల్ల చాలా అభివృద్ధిని సాధించాము.

రష్యాలో గత 45 ఏండ్లుగా వ్యక్తి, వాక్, పత్రికా స్వాతంత్ర్యాలు లేవు. నేటికీ కరువు వున్నది. చైనాలో కూడా ప్రజలకు పరిపడేం వుత్పత్తిలేదు. చెకోస్లవేకియాలో పంచవర్షపరంలో 8 లేక 4 రోజులకు పైగా పార్లమెంటు సమావేశమౌకాదు. మన పార్లమెంటులో దాదాపు కీలకసములు సమావేశమవుతున్నవి. గనుక కమ్యూనిస్టు దేశములపూర్తి చేయబడు ప్రచారమంతా బూటకము.

మొత్తము మీద మనదేశము ఎన్నికలను ప్రక్రమంగా జరుపుకొనుచున్నదని పేరు సంపాదించుకున్నది మనకు ఇంగితజ్ఞానమున్నదని గాంధీగారి నమ్మకము.

వ్యక్తిగత దూషణాదులవల్ల ఎవ్వరికి ప్రయోజనము లేదు, అయితే ప్రస్తుతము అది పరిమితి దాటిపోవుచున్నది. విక్రయ ఏర్పడవలసిన సమయంలో యిట్లా జరుగుట శోచనీయం.

ఒక్క రక్తబిందువును చిందించకుండా కాంగ్రెస్ స్వాతంత్ర్యమును సాధించిన చరిత్రఅంతా మీకు తెలుసు. సర్దార్ వల్లభాయ్‌పటేల్ 600 స్వదేశసంస్థానాలను ఎలాటివిప్లవము లేకుండానే భారత యూనియన్‌లో కలిపి దేశాన్నంతటిని ఏకంచేశారు. జమీందారీలను రద్దుచేసి లక్షలమంది రైతులకు కమతములు కాంగ్రెస్ తొలిగించింది. హరిజనుల విషయంలో అస్పృశ్యతను నిర్మూలించి, వారికి అగ్రహారులలోపాటు సకల సాంఘిక, రాజకీయ హక్కులను కల్పించినది. వారి సౌకర్యములకోసం ఎన్నో కోట్ల రూపాయలు ఖర్చుచేయ బడుచున్నవి. ప్రాజెక్టులను కాంగ్రెసు ప్రభుత్వంలో నిర్మించుట గమనించండి.

స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ రంగా ప్రజలయిచ్ఛపన్నుతో సదేశాభివృద్ధిని సాధించాలని చెప్పుచున్నారు. మనరాష్ట్ర భూమిశిస్తు, ప్రణాళికలలో మనము చేసిన వ్యయముతో పోల్చి చూడండి. విదేశాలనుండి మనము అప్పు తీసుకొని ఇన్ని గొప్ప కార్యములను సాధించలేము; దారిద్ర్యాన్ని తొలగించలేము. ప్రస్తుతము 27 వేల గ్రామములకు విద్యుత్ సరఫరాచేశాము. సిమెంట్, గుడ్డ మొదలైన అవసరవస్తువులు కావలసినంత ప్రతివారికి దొరుకుతున్నవి. ఇవన్నీ శ్రీ నెహ్రూ ప్రతిభవల్లనే మనము సాధించాము. మన సామ్యవాదము ప్రణాళికా బద్ధమైనదనీ, అంచనాల ప్రకారమునకు అమలుజరుగుతున్నది. దీనిని రాజాజీ కమ్యూనిజమని ప్రచారము చేస్తున్నారు. సహకార సేద్యంలో రైతులపాలాన్ని ప్రభుత్వం మింగి వేయుటలేదు.

ఇక కమ్యూనిస్టులు హింసాకాండ, దౌర్జన్యము, దోపిడీలు మీకు బాగా తెలుసు. రాజాజీ రంగాగార్ల మాటలు విని ఆదరణలో పెట్టినచో మనము మునుగుపోలేము. కొబట్టి రేపటి ఎన్నికలలో కాంగ్రెసుపార్టీని, దాని అభ్యర్థులను బలపరచి గెలిపించండి."

అల్లూరి సత్యనారాయణరాజుగారు రామల మడుగు, కాకుపల్లి, పరిగొండ, అల్లూరు, బిట్రగుంట గ్రామాలు తిరిగి వచ్చారు. అన్నిచోట్ల కాంగ్రెసును గెలిపించమని కోరారు. అల్లూరిలో, కొటంరెడ్డి ఆదినారాయణరెడ్డి, కూడూరు రాజగోపాలనాయుడు, పంచాయితీ బోర్డు ప్రెసిడెంటు (ఇసకపల్లి) స్వాగతం చెప్పారు. సభలో మాట్లాడుతూ చైనావాళ్లు, మన పరిహద్దులను 12 వేల చ॥ మైళ్లు ఆక్రమిస్తే, భారతి కమ్యూనిస్టులు ఖండించకుండానే భారతప్రజలను ఓట్లడుగుతున్నారు. దీన్నిబట్టి ఓటు ఏవిధంగా వారి కివ్వబడుచ్చో మీరే గ్రహించవచ్చు.

(స్వ. వి)

రష్యాకు తూర్పు ఐరోపాకు సమస్యగా మారిన చైనా

భారత్‌పట్ల సోపలిస్టుదేశాల గౌరవాధిక్యం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15: సోవియట్ పరామర్శలో ఆల్బేనియాకు విభేదాలు వచ్చినట్లే రుమానియా కమ్యూనిస్టు చైనా రష్యాకూ తదితర తూర్పుఐరోపా సోషలిస్టుదేశాలకూ వానాటికీ ఒక పెద్దసమస్యగా పరిణమిస్తున్నదని పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎ. డి. మణి నేడుఅన్నారు.

శ్రీ మణి జాలుసువారాలపాటు రష్యాలోనూ, తదితర తూర్పు ఐరోపా రాజ్యాలలోనూ పర్యటించి తిరిగి ఇక్కడికి చేరారు.

"సరిహద్దు సమస్యపై భారత్ చైనాలకుగల తీవ్రభేదాభిప్రాయాలను సోషలిస్టుదేశాలు గుర్తించాయి. ఈ వివాదంలో సోషలిస్టుదేశాలు ఖచ్చితంగా భారత్ వైపు మొగ్గుతాయని మనంఆశించలేకపోయినా సోషలిస్టుదేశాలు ఈవిషయంలో చైనా మరీ లాగుతున్నదని భావిస్తున్నాయనటానికి నిదర్శనాలు కనిపిస్తున్నాయి' అని ఆయన అన్నారు.

'అందువల్ల సోషలిస్టుదేశాలు చైనా ఆల్బేనియాలను తిరిగి తమమార్గానికి తెచ్చి శాంతియుత సహజీవన సిద్ధాంతాన్ని బాటిచే ఆచారింపచేయటానికి ఆతురత చెందుతున్నాయి. శాంతియుత సహజీవన విషయంలో చైనాకన్న రష్యాయే పాశ్చాత్యులకు సన్నిహితంగా ఉన్నట్లు కనిపిస్తున్నది.

'తూర్పు ఐరోపాదేశాలలో భారతదేశం అంటే చాల గౌరవం ఉంది. ఇది భారత ప్రజాస్వామ్య విధానం ఎడలగల గౌరవమనుకుంటాను. భారత్‌ను తిట్టకూటమికి నాయకదేశంగా ఈ దేశాలు భావిస్తున్నాయి. నిరాయుధీకరణ విషయంలో భారత్ ఇంకా ఎక్కువగా ప్రముఖపాత్ర తీసుకోవాలని అందువల్ల ఏ కూటమికీ చెందని రాజ్యాల అభ్రిప్రాయాలకూ దోహదం జరుగగలదనీ ఈ దేశాలు భావిస్తున్నాయి' అని ఆయన అన్నారు.

ప్రపంచబ్యాంకుచే కోటి 85 లక్షల డాలర్ల ఋణం

వాషింగ్టన్, ఫిబ్రవరి 14: భారత్ దేశంలోని భారి పారిశ్రామిక ప్రాంతాలలో ఒకటయిన దామోదర్ లోయలో విద్యుచ్ఛక్తిని విస్తరింపచేయ డానికి ప్రపంచబ్యాంకు అనుబంధసంస్థ అయిన అంతర్జాతీయ అభివృద్ధిసంఘం(భారత్) నేడు కోటి 85 లక్షల డాలర్లు ఋణ సహాయంగా మంజూరు చేసింది.

ధేబర్ సభపై రాళ్లు

ఇద్దరికి గాయాలు

జాలోర్, ఫిబ్రవరి 17: ఇక్కడకు 45 మైళ్లు దూరంలోగల జెత్‌పూరి అనే నిన్న సాయంత్రం ఒక కాంగ్రెస సభపై రాళ్లు విసరగా మాజీ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ ధేబర్‌కు కొద్దిలో ప్రమాదం తప్పింది. ఇద్దరికి గాయాలు తగులగా ప్రథమ చికిత్స చేశారు. రాళ్లు పడగానే సభిలోంచి కొందరు ఆకుంటలకు బుద్ధిచెప్పాలని లేచారు. కాని శ్రీ ధేబర్ వారించారు. కాంగ్రెసుకు అటే పద్ధతులలో విశ్వాసంలేదంటూ తిమ్మప్రసంగాన్ని కొనసాగించారు.

ఉపాధ్యాయుని తొలగిస్తూ ప్రభుత్వ ఉత్తర్వు రద్దు

హైకోర్టు తీర్పు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఫిబ్రవరి 17: గుంటూరుజిల్లా పరుచూరు గ్రామంలోని జి. ఎస్. ఉన్నతపాఠశాలలో సెకండరీ గ్రేడు ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్న శ్రీ లక్ష్మీనారాయణశాస్త్రిని ఉద్యోగం నుంచి తొలగిస్తూ ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వును ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ బి. సి. రెడ్డి త్రోసిపుచ్చారు.

ఈ సందర్భంలో రాశులు చేసిన రిట్ పిటీషనును అంగీకరిస్తూ, ప్రభుత్వం అనుసరించిన పద్ధతి న్యాయధర్మాలకు విరుద్ధంగావున్నదని న్యాయమూర్తి తీర్పు చెప్పారు.

శ్రీ ఎస్. వి. కొండయ్య పిటీషనర్ తరఫున వాదించారు.

బొకారో వద్ద నాలుగవ ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణ సమస్య

సాంకేతిక యాజమాన్యం విషయంపై భారత అమెరికా అధికార్లమధ్య విభేదాలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15: భారతదేశం తలపెట్టిన కొన్ని పారిశ్రామిక విస్తృత ప్రాజెక్టులకు, భారత రైల్వేల అభివృద్ధికి, పారిశ్రామిక ఆర్థిక సహాయ సంస్థకు అమెరికా చేయనున్న సహాయాన్ని గురించి యిక్కడ పర్యటిస్తున్న అమెరికా అధికారులు, భారతప్రభుత్వం తాలూకు వివిధశాఖల కార్యదర్శులను నేడు అనేక పర్యాయాలు కలుసుకొని చర్చ జరిపారు.

బొకారో ఉక్కు కర్మాగారానికి సహాయంచేసేవిషయమై భారత ఆర్థిక వ్యవహారాల కార్యదర్శి శ్రీ యల్. కె. ఝా, అమెరికా అంతర్జాతీయ అభివృద్ధి వ్యవహారాలసంస్థ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ విలియమ్ గాడ్‌లు నేడు తిరిగి చర్చించారు. బొకారో కర్మాగార నిర్మాణాన్ని గురించి దాని ప్రాంతీయ నిర్వహణనుగురించి ఉభయదేశాలమధ్య ఏర్పడిన అభిప్రాయభేదాలు యింకా పూర్తిగా పరిష్కారం కాలేదు. ఢిల్లీలోని అమెరికా రాయబార కార్యాలయంలో ఆర్థిక వ్యవహారాల సలహాదారు శ్రీ వుడ్ యీరాత్రి వాషింగ్టన్‌కు బయలుదేరి పోతున్నారు. ఇంతవరకు నడిచిన చర్చలనుగురించి ఆయన అమెరికా ప్రభుత్వానికి నివేదిస్తారు.

బొకారో ఉక్కు కర్మాగారం విషయమై భారత అమెరికా అధికారుల మధ్య యిప్పుడు జరుగుతున్న చర్చలో ఉభయపక్షాలవారు రాజకీయంగా ధైర్యంగా వ్యవహరించటం ఆసక్తకరమని పరిశీలకులు భావిస్తున్నారు. దేశంలోని మిగతా మూడు ఉక్కు కర్మాగారాల నిర్మాణంలోకంటే బొకారో ఫ్యాక్టరీ నిర్మాణంలో విదేశీ సాంకేతిక,యాజమాన్య ప్రమేయం కొంతవరకు ఎక్కువగా ఉండటానికి భారతదేశం కొంతకాలంపాటు అనుమతించవలసి ఉంటుంది. అదేవిధంగా అమెరికా గూడా యీ ప్రాజెక్టులో భారత ఇంజనీర్లు మరికొంతమంది ఎక్కువగా పాల్గొనటానికి సమ్మతించవలసి రావచ్చు.

ఈ ప్రాజెక్టుకు ఇంజనీరింగ్ సంబంధమైన సలహా సంప్రతింపులు అవసరం. ఇందుకు భారతనిణులను తీసుకొనవలసి ఉంటుంది. హిందూస్థాన్ ఉక్కుసంస్థ యీ పనులను సమర్థవంతంగా లేదా హిందూస్థాన్ ఉక్కుసంస్థ తరఫున భారత సంప్రతింపులసంస్థ ఒకటి యీ పనిచేసేదీ యింకా తెలియలేదు. బొకారో ప్రాజెక్టు ప్రాథమిక నివేదికను తయారుచేసిన భారతీయ సంస్థకే తుదినివేదికను తయారుచేసే పనిగూడా అప్పగించవలసి ఉంటుందని భావిస్తున్నారు. అయితే అమెరికన్లు ప్రస్తావించిన సాంకేతిక యాజమాన్య విషయాలూలంగా ఈ సంస్థతో కుదుర్చుకోవలసిన ఒప్పందం వాయిదాపడ్డదని తెలుస్తున్నది. ప్రాజెక్టు నిర్వహణకు సంబంధించిన అమెరికన్ భావాలతో యీ ఒప్పందంలోని అంశాలను సమన్వయ పరచటానికి కృషి జరగాలని యిక్కడ సూచిస్తున్నారు. భారత్ సలహాదారుల సంస్థతోకలిసి విధిచేయటానికి అమెరికన్లు విముఖంగా ఉండిపోవచ్చునని గూడా పరిశీలనం.



"సండిరెర సలల చల: 60 మ.మైలు మాత్రమే" ప్రదర్శనలు: కాకా పబ్లిసిటీస్ - విజయవాడ-3"



UAA EVB 321

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radhakrishna, at The Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras-1. Editor: S. Sambhu Prasad. Phone: Madras 22244 & 21747 Hyderabad 5703.